www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు
యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్,
యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల,
సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు
మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 126 | మంగళవారం | 04, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలి

- గోదావరిలో తెలంగాణ నికర జలాల వాటా తేల్చాలి
- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ, సమ్మక్క సాగర్ ప్రాజెక్టులకు క్లియరెన్స్‌లు ఇవ్వండి
- తెలంగాణ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేయండి
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



ఢిల్లీ,మార్చి 03(వార్త వేదిక సూర్య): కృష్ణా నది జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కృష్ణా నది పరివాహకంలో సుమారు 70 శాతం తెలంగాణలో ఉంటే కేవలం 30 శాతం మాత్రమే ఏపీలో ఉన్నందున కృష్ణా జలాల్లో 70 శాతం వాటా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గోదావరికి సంబంధించి తెలంగాణ వాటా నికర జలాలు తేల్చిన తర్వాతే ఏపీ ప్రాజెక్టులపై నిర్ణయం తీసుకోవాలని కేంద్ర మంత్రి పాటిల్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సోమవారం సాయంత్రం భేటీ అయ్యారు. కృష్ణా, గోదావరి నది జలాలకు సంబంధించి తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలోనూ ఆయా వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు.

కృష్ణా పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా ఉన్నప్పటికీ కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) పక్షపాతంగా ఆంధ్ర ప్రదేశ్‌కు 66, తెలంగాణకు 34 శాతం నీటి కేటాయింపులు చేసిందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఏళ్లుగా తాము నష్టపోతున్నామని, ఈ ఏడాది సైతం ఆంధ్రప్రదేశ్ తమకు కేటా యించిన మొత్తానికి మించి నీరుతరలించుకుపోయిందన్నారు. ఇక ముందు తమ వాటాకు మించి కృష్ణా నది నీటిని ఏపీ తరలించుకొని పోకుండా చూడాలన్నారు.

కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల మిగతా 2లో..

## ఆంధ్రాది అన్యాయం

- కృష్ణా బేసిన్ నుంచి ఏపీ ఎక్కువ నీళ్లు తోడుకుంటోంది
- కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- మీడియాతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ,(వార్త వేదిక సూర్య): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఏపీపై విరుచుకుపడ్డారు. కృష్ణాబేసిన్‌లో ఎక్కువ నీటిని వినియోగించుకుంటున్న ఏపీని అడ్డుకోవాలని కేంద్రమంత్రికి ఫిర్యాదు చేశారు.

మిగతా 2లో..



## సింగరేణి - ఆర్‌వీయూఎన్ఎల్ ఆధ్వర్యంలో 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు

- 1500 మెగావాట్ల సోలార్, 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు
- రాజస్థాన్ విద్యుత్ సంస్థతో కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసేందుకు చరిత్రాత్మక ఒప్పందం
- రాష్ట్ర ప్రభుత్వం చొరవతో జాయింట్ వెంచర్ కంపెనీ ఏర్పాటు
- రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు
- చరిత్రాత్మక ఒప్పందం, సింగరేణి విస్తరణలో గొప్ప ముందడుగు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- పరస్పర సహకారంతో మరిన్ని ప్రాజెక్టులు : రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ
- వ్యయం, లాభాల్లో 74 శాతం సింగరేణి, 26% రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్‌కు వాటా
- ఇతర రాష్ట్రాల్లో భారీ ప్రాజెక్టుతో జాతీయ స్థాయి కంపెనీగా సింగరేణికి గుర్తింపు

హైదరాబాద్,మార్చి 03(వార్త వేదిక సూర్య): 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో మరో గొప్ప వ్యాపార విస్తరణకు నాంది పడింది. రాష్ట్ర ప్రభుత్వ చొరవతో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోని విద్యుత్ సంస్థతో కలిసి సంయుక్తంగా 3100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందడుగు వేసింది.

సోమవారం రాజస్థాన్ లోని జైపూర్ లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాజస్థాన్ ఇంధన శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సమక్షంలో సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ అధికారులు మిగతా 2లో..

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీపాల్ రెడ్డి విజయం

- ఉమ్మడి నల్గొండ,వరంగల్,ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి...
- ఎలిమినేషన్ ప్రక్రియలో భాగంగా చివరి వరకు ఆధిక్యం లో నిలిచిన శ్రీపాల్ రెడ్డి...
- శ్రీపాల్ రెడ్డిని విజేతగా ప్రకటన
- రెండో స్థానంలో నిలిచిన యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి....
- ఓటమిని అంగీకరించిన నర్సిరెడ్డి....
- సిట్టింగ్ స్థానం కోల్పోయిన యూటీఎఫ్....
- ఈ ఎన్నికల్లో పనిచేయని బీసీ నినాదం....
- ప్రత్యర్థులకు అడ్వాంటేజ్‌గా మారిన బీసీ ఓట్ల చీలిక....




నల్లగొండ టౌన్, మార్చి 3 (వార్తా వేదిక సూర్య) వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండో ప్రాధాన్యత ఓట్లతో పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లలో శ్రీ పాల్ రెడ్డికి 13,969 ఓట్లు వచ్చాయి. శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యతలో 6074 ఓట్లు రాగా, యుటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి 4820 ఓట్లు వచ్చాయి, అదేవిధంగా హర్షవర్ధన్ రెడ్డికి 4437 ఓట్లు రాగా, పూల రవీందర్ కు 3115 ఓట్లు వచ్చాయి, బిజెపి అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి కి 2289 ఓట్లు వచ్చాయి. రెండో ప్రాధాన్యతలో హోరాహోరీగా జరిగిన లెక్కింపులో మొత్తం 19 అభ్యర్థుల గాను,18 మందిని ఎలిమినేట్ చేస్తూ,చివరిగా పి ఆర్ టి యు అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించినట్లు వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి శ్రీపాల్ రెడ్డికి గెలుపొందిన సర్టిఫికెట్ అందజేశారు.శ్రీపాల్ రెడ్డి విజయం పట్ల పి ఆర్ టి యు శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

మిగతా 2లో..




## రేవంత్ మోడీ ఏజెంట్

- మోడీని పొగుడుతూ కిషన్ రెడ్డిని రేవంత్ తిట్టడం ఓ పెద్ద డ్రామా.
- ఎస్ ఎల్ బి సి సొరంగం లో ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే
- ఘటన స్థలంలో ఉండాల్సింది రేవంత్ రెడ్డా, హరీష్ రావా?
- సీఎం సోయి లేకుండా మాట్లాడుతున్నారు
- ఇసుక వ్యాపారం కోసమే కాళేశ్వరాన్ని ఎండబెట్టారు
- మాజీ మంత్రి జి .జగదీష్ రెడ్డి

హైదరాబాద్,మార్చి 03(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో గత 15 మాసాలుగా ప్రభుత్వం పూర్తిగా చతికిలబడి పోయింది. పాలన రివర్స్ గేర్‌లో ఉంది. అభివృద్ధి సూచికలు అధోపాలనకు పడిపోతున్నాయి. పాలన పట్ల రేవంత్ కు చిత్తశుద్ధి లేదు .ప్రజలంటే కమిట్ మెంట్ లేదు. మంత్రులకు తమ శాఖల పట్ల అవగాహన లేదు. రేవంత్ రెడ్డి ,ఆయన కుటుంబ సభ్యుల ఆస్తులు పెంచుకునేలా పాలన జరుగుతోంది. సమస్యలు పరిష్కరించకపోగా కొత్త సమస్యలు సృష్టిస్తున్నారు. ఎస్ఎల్‌బిసి లాంటి సమస్యలకు పరిష్కారం ఇవ్వకపోగా బూతులతో పాలన చేస్తున్నారు. ఏడాదికి పైగా పోలీసులను వాడి పోరాటాలను నిర్వీర్యం చేయాలనీ రేవంత్ కుట్ర చేశారు. అయినా పోరాటాలు మిగతా 2లో..



## ఇది చారిత్రాత్మక తీర్పు

- ఈ తీర్పు టీచర్లకు, మోదీకి అంకితం
- ప్రధాన ప్రతిపక్షం బీజేపీయేనని తేలింది
- ఈ తీర్పు బీజేపీ కార్యకర్తల పోరాటాలకు భరోసా కల్పించింది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కైనా బీజేపీని ఓడించేందుకు ప్రత్యర్థులకు సహకరించాయి
- ఆ రెండు పార్టీల చెంప చెళ్లుమనేలా తీర్పు ఇచ్చిన టీచర్లకు హ్యాట్సాఫ్...
- కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది 3వ విజయం
- తెలంగాణలో త్వరలోనే రామరాజ్యం తథ్యం
- చెల్లని ఓట్లు దురదృష్టకరం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు

కరీంనగర్,మార్చి 03(వార్త వేదిక సూర్య): కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్యను గెలిపించి ఉపాధ్యాయులు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపట్ల నమ్మకంతోనే ఈ తీర్పు వెలువడిందన్నారు. ఈ తీర్పు టీచర్లకు, మోదీకే అంకితమన్నారు.

కరీంనగర్ – నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ నియోజకవర్గ టీచర్ ఎమ్మెల్సీగా భారీ విజయం సాధించి గెలుపు పత్రాన్ని అందుకున్న మల్క కొమరయ్యను అభినందించేందుకు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం వద్దకు వచ్చిన బండి సంజయ్ ఈ సందర్భంగా మల్క కొమరయ్య, ఎమ్మెల్యే పాయల్ శంకర్, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, తపస్ రాష్ట్ర అధ్యక్షులు మిగతా 2లో..

## మహిళలను మోసం చేస్తే కాంగ్రెస్‌ను మట్టికరిపిస్తాం



- హామీలపై ప్రకటన చేయకపోతే సోనియా గాంధీకి లక్షలాది పోస్టు కార్డులు పంపిస్తాం
- మార్చి 8లోపు మహిళలకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాల్సిందే
- మహిళా లోకంతో ఆటలాడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు
- తప్పుడు హామీలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం
- పోస్ట్ కార్డు ఉద్యమాన్ని మొదలుపెట్టిన ఎమ్మెల్సీ కవిత
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10 వేల పోస్టు కార్డులు పంపిన ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,మార్చి 03(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా లోకాన్ని మోసం చేయాలని ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ మిగతా 2లో..

## రేవంత్ రాసుకునే చీకటి చరిత్ర ఇదేనా?

- ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను పణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదే
- కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్
- ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): కరోనా కన్నా డేంజరెస్ వైరస్ కాంగ్రెస్. ఏడాది క్రితం చెప్పింది. ఇవాళ అక్షరాలా నిజమైంది. అసమర్థ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యితీసి పాతరేశారు. దేశంలోనే అగ్ర భాగాన ఉన్న తెలంగాణను ఆఖరికి పడేశారు. గతేడాది 10 మిగతా 2లో..



## ప్రపంచ క్రిప్టో కరెన్సీకి రాజధానిగా మారుస్తా..

- ట్రంప్

అమెరికా: క్రిప్టో కరెన్సీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దేశాన్ని ప్రపంచ క్రిప్టో కరెన్సీకి రాజధానిగా మారుస్తానని, క్రిప్టో రిజర్వ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో, బిట్ కాయిన్ ధర రూ. 80 లక్షలు దాటేసింది. మార్చి 7న ట్రంప్ క్రిప్టో సమ్మిట్ ను నిర్వహించ నుండగా.. ఈ లోపే ప్రకటన చేయడం గమనార్హం. క్రిప్టో కాయిన్స్ ఎక్ఆర్పీ, సోలానా, కార్డానో, ఈథర్ ధరలు భారీగా పెరిగాయి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయబద్ధమైన వాటా కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి)

నుంచి నీటి విడుదలకు సంబంధించి వెంటనే టెలీ మెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే అందుకయ్యే మొత్తాన్ని తామే భరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2022లోనే డీపీఆర్ సమర్పించినా అనుమతుల్లో ఆలస్యం చేస్తున్నారని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. అదే సమయంలో న్యాయస్థానాల పరిధిలోని అప్పర్ భద్రకు మాత్రం అనుమతులు ఇచ్చారన్నారు. సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ బ్యారేజీలకు మాత్రం అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ మూడు ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), సాంకేతిక సలహా మండలి (టీఏసీ) నుంచి అవసరమైన అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన పథకానికి రూపకల్పన చేసిందని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ పథకానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్ర జల సంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ), కేఆర్ఎంబీల నుంచి ఎటువంటి అనుమతి పొందలేదన్నారు. గోదావరిపై తాము చేపట్టిన సీతారామ ఎత్తిపోతల, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటి వరకు అనుమతులు ఇవ్వలేదన్నారు.



గోదావరి నదిలో తెలంగాణకు సంబంధించి నికర జలాల వాటాలు తేల్చాలని, గోదావరిపై తెలంగాణ చేపడుతున్న ప్రాజెక్టులకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. అలా చేయకపోతే ఆయకట్టు స్థిరీకరణ పేరుతో తాము నష్టపోతామని, కృష్ణా డెల్టా ఆయకట్టును చూపి కృష్ణా జలాల్లో తెలంగాణకు నష్టం చేశారని ఆయన గుర్తు చేశారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్న అపెక్స్ కౌన్సిల్‌లోనూ ఏపీ గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ఎటువంటి చర్చ జరగలేదని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు.

తెలంగాణ నీటి ప్రయోజనాలు కాపాడుకునే విషయంలో తాము ఏమాత్రం రాజీపడబోమని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పాలమూరు- రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతల, మోడి కుంట వాగు, చనాఖా కొరటా బ్యారేజీ (డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్), చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకాలకు సత్వర సాగు నీటి ప్రయోజన పథకం (ఏఐబీపీ).. పీఎంఆర్‌పీ 2024 కింద తగిన ఆర్థిక సహాయం అందజేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సాగు నీటి ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేసేందుకు మౌలిక వసతుల అభివృద్ధి కింద 50 సంవత్సరాలు పాటు వడ్డీలేని రుణాలు తెలంగాణకు ఇవ్వాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు సంబంధించి తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని, ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు ఇప్పించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

సమావేశంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ఈఎన్సీ (ఓ అండ్ ఎం) విజయ్ భాస్కర్ రెడ్డి, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రాది అన్యాయం

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కార్యాలయం వెలుపల సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్‌పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క – సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు.

ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు.

# మహిళలను మోసం చేస్తే కాంగ్రెస్‌ను మట్టికరిపిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పార్టీని మట్టికరిపిస్తామని హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 8వ తేదీలోగా మహిళలకు నెలకు రూ 2500 ఇవ్వడంతో పాటు అన్ని హామీలపై కార్యాచరణ ప్రకటించాల్సిందేనని డిమాండ్ చేశారు. వరంగల్ లో ఏర్పాటు చేయనున్న విమానాశ్రయానికి రాణి రుద్రమాదేవీ పేరు పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు.

మహిళలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో 10 వేల పోస్టు కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ ...హామీల అమలుపై మార్చి 8 లోగా ప్రకటన చేయకపోతే 10 వేల మంది మహిళలం 10 వేల గ్రామాల్లోకి వెళ్తామని, అన్ని గ్రామాల్లో మహిళలకు కూడగట్టి లక్షలాది పోస్టు కార్డులను తయారు చేసి సోనియా గాంధీకి పంపిస్తామని తేల్చిచెప్పారు. “ఏ సోనియా గాంధీ పేరు చెప్పి కాంగ్రెస్ పార్టీ మహిళల ఓట్లు వేయించుకుందో.... అదే సోనియా గాంధీకి లక్షలాది పోస్టు కార్డులను పంపిస్తాం” అని స్పష్టం చేశారు. మహిళలకు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మానవీయంగా ఆలోచించడం లేదని, మహిళలతో రేవంత్ రెడ్డి సర్కారు ఆటలాడుతోందని, మహిళలను మభ్యపెట్టి మోసం చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

సోనియా గాంధీ, ప్రియాంకా గాంధీ మాట్లాడక ముందే మహిళా బిల్లు కోసం తెలంగాణ జాగృతి ఢిల్లీలో ధర్నా చేసిందని గుర్తు చేశారు. మహిళా బిల్లు రావడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర లేదని స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలుకు కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణకు చెందిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటులో మహిళా అంశాలపై ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు.

కాగా. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనకు... ఆయన ప్రారంభించిన పెట్రోల్ పంప్ కు పోలిక లేదని విమర్శించారు. “ప్రభుత్వం ప్రతిపాదించిన పథకాలు కేవలం పదుల సంఖ్యలో మహిళలకు తప్పా, పెద్ద ఎత్తున ప్రయోజనం కలిగే అవకాశం లేదు. మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లాకు ఒక పెట్రోల్ పంపును ఏర్పాటు చేయిస్తే ఆ జిల్లాలో ఉండే వేలాది మంది మహిళా సంఘాల సభ్యులందరికీ పెద్దగా లాభం ఉండదు.

కాబట్టి మహిళలకు నెలకు రూ 2500 ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టాలి. అప్పుడు ఎక్కువ మంది మహిళలకు ప్రయోజనం కలుగుతుంది” అని వ్యాఖ్యానించారు. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తామన్న హామీని అమలు చేయాలని, ఈ పథకాలన్నింటినీ మార్చి 8న ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

వడ్డీ లేని రుణాలపై ప్రభుత్వం అందంగా అబద్ధాలు చెబుతోందని ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఎగ్గొట్టిందని ఆరోపించారు. వడ్డీ లేని రుణాల పరిమితిని రూ 20 లక్షలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కాబట్టి వడ్డీ రాయితీ బకాయిలు విడుదలతో పాటు రుణ పరిమితిని 20 లక్షలకు పెంచాలని, అభయహస్తం నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కిట్ పంపిణీని నిలిపివేసి కాంగ్రెస్ పార్టీ మానవత్వాన్ని మంటకలిపిందని మండిపడ్డారు.

రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై నేరాల శాతం 20 శాతం పెరిగాయని డీజీపీ వెల్లడించారని, ఆడబిడ్డలకు రక్షణపై ప్రభుత్వం సమీక్షించి ప్రకటన చేయాలని సూచించారు. అలాగే, మహిళా కార్మికులను ప్రత్యేకంగా గుర్తించి అవసరమైన సదుపాయాలు కల్పించడం లేదని, మహిళా కార్మికులకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించాలని ప్రతిపాదించారు.

అంగన్ వాడీ కార్మికుల జీతాలను పెంచుతామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని ఆరోపించారు. అంగన్ వాడీ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఢాంబికాలు పలుకుతోందని, కానీ ఆ పోస్టులను కేసీఆర్ హయాంలోనే సృష్టించారని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఆడపిల్లలకు ఫీజు రియింబర్స్ మెంట్ చేయడం లేదని, దదాంతో తల్లిదండ్రులు వారిని చదువు మానిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ అన్ని అంశాలపై దృష్టి పెట్టి సమస్యలను, డిమాండ్లను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో

# శ్రీపాల్ రెడ్డి విజయం

(మొదటి పేజీ తరువాయి)

**ఎన్నికల్లో గెలుపోటములు సహజం:అలుగుబెల్లి నర్సిరెడ్డి**



ఈ సందర్భంగా యూటీఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల్లో గెలుపోటములు సహజం,నా ఓటమిని అంగీకరిస్తున్నా ...విన్నర్ గా కాకున్నా రన్నర్ గా నిలిచా, అయినా నాకు సంతోషమే. నాకు ఓటేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు....ఉపాధ్యాయుల పక్షాననా పోరాటం ఆగదు....వైద్యం వ్యాపారంగా మారడం పై నిరంతరం పోరాడుతూనే ఉంటానన్నారు....

## ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను: పీఆర్టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి



ఉమ్మడి నల్గొండ,వరంగల్,ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఆత్మగౌరవంతో ఓటు వేశారన్నారు. ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను అన్నారు. ఇది నా విజయం కాదు ఉపాధ్యాయుల అందరి విజయం అన్నారు.

## రేవంత్ రాసుకునే చీకటి

# చరిత్ర ఇదేనా?

(మొదటి పేజీ తరువాయి)

శాతం నమోదైన జీఎస్టీ వసూళ్లు కేవలం ఒకే ఒక్కశాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటు. చెత్త నిర్ణయాలతోనే తెలంగాణ ఆర్థికరంగంలో ఈ విధ్వంసం. మతిలేని ముఖ్యమంత్రి ఘోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభం.

ప్రభుత్వ పెద్దల కమీషన్లు ఆకాశాన్ని అంటుతుంటే రాష్ట్ర రాబడులు మాత్రం కుప్పకూలడం క్షమించరాని నేరం. కేసిఆర్ పదేళ్ల స్వర్ణయుగాన్ని చెరిపేసి.. ముఖ్యమంత్రి రాసుకునే “చీకటి చరిత్ర” ఇదేనా?

ఎస్ఎల్బీసీ లో సెంటీమీటర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్ పై నిందలు వేయడం సిగ్గుచేటు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గం.కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదే. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లైతే, 2005-2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్బీసీ పనులకు రూ.3300 కోట్లు ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మూడున్నరేళ్లలోనే 203 కిలోమీటర్ల టన్నెళ్లు తవ్వినా, ఎస్ఎల్బీసీ వంటి దారుణ సంఘటన జరిగిన దాఖలా లేదు. రైతులకు నీళ్లిచ్చే ప్రాజెక్టులు కాకుండా.. గల్లీ నుంచి ఢిల్లీదాకా కమీషన్లిచ్చే ప్రాజెక్టులు చేపట్టి వాటిని అర్ధాంతరంగా గాలికి వదిలేసే నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీదే. చేసిన తప్పును ఒప్పుకోవడం తప్ప ముఖ్యమంత్రి ముందు మరో మార్గం లేదు. ఈ “డ్యామేజ్ డైవర్షన్” కుట్రలు చైతన్యవంతమైన తెలంగాణ గడ్డపై ఎప్పటికీ సాగవు

## సింగరేణి - ఆర్‌వీయూఎన్‌ఎల్ ఆధ్వర్యంలో

# 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు

మొదటి పేజీ తరువాయి..

ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టమని, త్వరలోనే ఇది కార్యాచరణలోకి వస్తోందని, సింగరేణి వ్యాపార విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం ఇది ఎంతగానో దోహదం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్కమల్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అపార బొగ్గు నిల్వలతో థర్మల్ విద్యుత్కు నిలయంగా.. రాజస్థాన్ రాష్ట్రం సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా దేశంలో సుస్థిర స్థానాన్ని సంపాదించు కున్నాయన్నారు. పురోగతి పంథాలో సాగుతున్న ఈ రెండు రాష్ట్రాలు తమ భౌగోళిక పరిస్థితులను అవకాశాలుగా మలచు కోవడానికి పరస్పర సహకారంతో ముందుకు రావడంతో దేశ ఇంధన రంగంలో విప్లవాత్మక మైన మార్పునకు శ్రీకారం చుట్టినట్లు అయిం దన్నారు.తెలంగాణ – రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందన్నారు. ఇరు సంస్థలు జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయనున్నాయని, పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలకు ఈ ఒప్పందం ఎంతో దోహదపడనున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా వినియోగదారులకు చవకైనా విద్యుత్ను అందించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న రాజస్థాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ. ఇప్పటివరకు తమ రాష్ట్ర విద్యుత్తు శాఖ కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో మాత్రమే ఇటువంటి ఒప్పందాలు చేసుకొందని, ఇప్పుడు దక్షిణాదిలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాక థర్మల్, సోలార్ విద్యుత్ రంగాలలో అనుభవం ఉన్న సింగరేణితో ఒప్పందం కుదరడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. సింగరేణికి గల అనుభవం రీత్యా ఒప్పందంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులతో పాటు రానున్న కాలంలో మరిన్ని కొత్త ప్రాజెక్టులు కూడా సింగరేణితో కలిసి పని చేయడానికి తమ రాష్ట్ర విద్యుత్ శాఖ సానుకూలంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషన్ చీఫ్ సెక్రటరీ అలోక్, తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ శ్రీకృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఒప్పంద వివరాలు ఈ విధంగా ఉన్నాయి

ఈ ఒప్పందం ప్రకారం 1,600 మెగావాట్ల (2x800మె.వా) థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతోపాటు 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. మొత్తం పెట్టుబడిలో సింగరేణి సంస్థ 74 శాతం వాటాను, రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 26 శాతం వాటాను చెల్లించనున్నాయి.

రాజస్థాన్ ప్రభుత్వం తన వాటా కింద చెల్లించాల్సిన 26 శాతం ధనాన్ని సోలార్, మరియు థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన స్థలాలు, మౌలిక సదుపాయాల రూపంలో కాగా, సింగరేణి తన వాటాగా అంగీ కరించిన 74 శాతాన్ని ధన రూపంలో చెల్లించనుంది. ప్లాంట్ల ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని అన్ని రకాల అనుమతులతో సింగరేణికి ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించనున్నది. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి డిస్కములతో ఒప్పందాలు (పీపీఏ) తదితర అంశాలను రాజస్థాన్ ప్రభుత్వ విద్యుత్ శాఖ వారు చేపట్టనున్నారు. పరస్పర అవగాహనతో లాభదాయకంగా ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తారు.

**ఒక్కసారిగా మారిపోనున్న సింగరేణి ముఖచిత్రం**

సింగరేణి సంస్థ ఇప్పటివరకు కేవలం తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై తన బొగ్గు ఉత్పత్తి మరియు థర్మల్, సోలార్ రంగాలలో అడుగు పెట్టి విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది. ప్రస్తుతం 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఏర్పాటు చేయగా అదే ప్రదేశంలో మరో 800 మెగా వాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.

అలాగే ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2026 నాటికి 450 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి బొగ్గు సంస్థల్లో నెట్ జీరో కంపెనీగా నిలవాలని ప్రణాళికా బద్ధంగా ముందుకుపోతుంది. వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ వద్ద ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్రాజెక్టును చేపట్టింది. ఇది మరో 30 రోజుల్లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఇదే ప్రాంతంలో 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగిస్తుంది.ఇదిలా ఉండగా ఈరోజు రాజస్థాన్ ప్రభుత్వంతో చేసుకుంటున్న 3,100 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక ప్రాజెక్టుల ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలవనుంది.రాష్ట్ర ప్రభుత్వం అంగీకారంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో, సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీఎన్.బలరామ్ ఈ ఒప్పందం కోసం గత ఏడాదికాలంగా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయన రాజస్థాన్ రాష్ట్రాన్ని సందర్శించి సోలార్ ప్లాంట్లకు అనువైన ప్రదేశాలను అన్వేషించి రావడం జరిగింది. సింగరేణి సంస్థకు పటిష్టమైన ఆర్థిక పునాది మరియు భవిష్యత్తును కల్పించడం కోసం ఈ ఒప్పందం కీలకంగా మారనుంది.

# ఇది చారిత్రాత్మక తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

హనుమంతరావులతో కలిసి మీడియాతో మాట్లాడారు. చారిత్రాత్మక తీర్పునిచ్చిన ఉపాధ్యాయులందరికీ వందనాలు. ఇది మామూలు విజయం కాదు. 5 వేల 900 ఓట్ల తేడాతో మల్క కొమరయ్య భారీ విజయం సాధించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీపట్ల నమ్మకం, భరోసా ఉంది. దేశవ్యాప్తంగా మేధావి వర్గమంతా మోదీపట్ల నమ్మకంతో ఉన్నారు. ఇటీవల బడ్జెట్ లో ఉద్యోగులకు రూ.12.75 లక్షల దాకా పన్ను మినహాయింపు ఇవ్వడంపట్ల తీర్పు ఇచ్చారు. ఈ తీర్పుతో బీజేపీ కార్యకర్తల్లో ధైర్యం వచ్చింది.ఆనాడు కేసీఆర్ మూర?త్వపు పాలనకు వ్యతిరేకంగా ఆనాడు టీచర్ ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డిని గెలిపించారు.

317 జీవోపై బీజేపీ కార్యకర్తలు చేసిన పోరాటాలు, లాఠీఛార్జ్ గుర్తుంచుకుని ఈనాడు మల్క కొమరయ్యను గెలిపించారు. తపస్ అంటే చిన్న సంస్థ అని హేళన చేసిన వారందరి చెంప చెళు ్లమన్పించేలా ఈరోజు తీర్పు ఇచ్చారు. ఈ రోజు బీజేపీ కార్యకర్తల, నాయకుల కష్టం ఫలించింది. వారి పూర్తి సమయాన్ని కొమరయ్య విజయం కోసం కృషి చేశారు. టీచర్ల సమస్యలపై పోరాడే సత్తా బీజేపీకి, కొమరయ్యకే ఉందని భావించి ఈ భారీ విజయం అందించారు. ఈ విజయం ఉపాధ్యాయులకే అంకితం. మోదీకే అంకితం చేస్తున్నాం.దురదృష్టమేమిటంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ ఉందని తెలిసి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుమ్మక్కై బీజేపీ అభ్యర్థి కొమ రయ్యను ఓడించాలని కుట్రలు చేశారు. ప్రత్యర్థులకు ప్రత్యక్షంగా, పరో క్షంగా సహకరించారు. బీజేపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేసినా వారి ఆటలను ఉపాధ్యాయులను సాగదీయలేదు.కిషన్ రెడ్డి నాయకత్వంలో ఇది మూడో విజయం. ఆయన ఆధ్వర్యంలో 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు గెలిచాం. ఈరోజు టీచర్ ఎమ్మెల్సీ గెలిచాం. రేపో ఎల్లుండో ప్రకటించబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో కూడా బీజేపీ విజయం సాధిస్తుందనే నమ్మకం మాకుంది.

రాబోయే రోజుల్లో రామరాజ్యం వస్తుందనడానికి ఈ ఫలితాలే నిదర్శనం. మేమే ప్రధాన ప్రతిపక్షమని విర్రవీగుతున్న బీఆర్ఎస్ కు చెంప చెళ్లుమనేలా తీర్పు ఇచ్చారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు హ్యాట్సాఫ్.

టీచర్ల సమస్యలపై పోరాడాల్సిన ఉపాధ్యాయ సంఘాలు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న తరుణంలో... తపస్ మాత్రమే టీచర్ల సమస్యలపై పోరాడుతోంది. ఇది గమనించి మద్దతు తెలిపిన ఉపాధ్యాయులకు వందనాలు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను కోరేదొక్కటే. జాతీయవాదంతో ముందుకు సాగుతున్న తపస్ సంఘంలో టీచర్లంతా చేరాలని కోరుతున్నా.

బీసీ కులగణన పేరుతో ఒక వర్గానికే కొమ్ము కాస్తోంది. ఒక వర్గం ఓట్ల కోసం ఆ వర్గ అభ్యర్థిని ఉపసంహరించేలా చేసి మైనారిటీలందరినీ ఏకం చేసి బీజేపీ అభ్యర్థిని ఓడించాలని కాంగ్రెస్ కుట్ర చేసింది. అయినప్పటికీ టీచర్లు సరైన గుణపాఠం చెప్పారు. భారీగా చెల్లని ఓట్లు పోలవడం దురదృష్టకరం. దీనివల్ల సమాజంలో తప్పుడు సంకేతాలు వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత మేధావి వర్గంపై ఉంది. అనంతరం మల్క కొమరయ్య మాట్లాడుతూ.... బీజేపీ కార్యకర్తలు క్రుషి, తపస్ సహకారంవల్లే నేను ఎమ్మెల్సీగా గెలిచాను. నాపై నమ్మకం ఉంచి ఓటేసిన ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు. 317 జీవోసహా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే నా ముందున్న ప్రధాన ఎజెండా. నా గెలుపుకు సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తోపాటు నాయకులందరికీ వందనాలు.

# రేవంత్ మోడీ ఏజెంట్

(మొదటి పేజీ తరువాయి)

ఆగడం లేదు. ఎస్ ఎల్ బి సి సొరంగం లో ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం. ప్రమాదం జరిగి పది రోజులు అవుతున్నా ఒక్క పైసా పని జరగలేదు. సీఎం సోయి లేకుండా మాట్లాడుతున్నారు. శ్రీశైలం హైడల్ పవర్ ప్రాజెక్టు లో ప్రమాదం జరిగితే మేము ఎవ్వరం వెళ్లలేదని సీఎం చిల్లర మాటలు మాట్లాడారు. ప్రమాద వార్త తెలిసిన కొన్ని నిమిషాల్లోనే నేను ప్రమాద స్థలికి బయలుదేరాను. 24 గంటల లోపే మేము డెడ్ బాడీ లు రికవరీ చేశా%శీ%. కోటి రూపాయల నష్ట పరిహారం ఇవ్వడం తో పాటు మరణించిన వారి కుటుంబాల్లో ఒక్కరికి ఉద్యోగం ఇచ్చాము. అన్ని రికార్డులు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. రేవంత్ చెక్ చేసుకోవచ్చు.

రేవంత్ ప్రతిపక్షం లో ఉండగా ఆ ఘటన ను రాజకీయం చేయబోతే అరెస్టు అయ్యారు. అది బయటకు కూడా రాలేదు. పది రోజుల తర్వాత ఎస్ ఎల్ బీసీ కి వెళ్లి రేవంత్ చిల్లర మాటలు మాట్లాడారు. సీఎం ఎస్ ఎల్ బి సి కి వెళ్లి 24 గంటలు గడిచింది. నిపుణులు వచ్చినా వారి సేవలను వాడుకోవడం లేదు. ఇందులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గూడుపుఠాణీ ఏదో ఉంది.

**.ఎస్ ఎల్ బీ సీ ఘటన పై విచారణ జరగాలి.**

రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి మోడీ ని కలిసి వచ్చిన తర్వాత కిషన్ రెడ్డిని అదే పనిగా తిడుతున్నారు. మోడీ మంచోడే కానీ కిషన్ రెడ్డి చెడ్డోడు అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. మోడీ ఇస్తాను అంటే కిషన్ రెడ్డి వద్దు అంటున్నాడట. నాలుగు రోజులుగా రేవంత్ రెడ్డి కిషన్ రెడ్డి ని విమర్శిస్తూ రేవంత్ రెడ్డి కొత్త ట్రెండ్ మొదలు పెట్టారు. బీజేపీ లో ఏ టీం బీ టీం లు ఉన్నాయని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చెప్పకనే చెబుతున్నాయి. రేవంత్ మోడీ ఏజెంట్ లా తయారయ్యారు. కాంగ్రెస్ శ్రేణులు ఇది గ్రహించాలి

హరీష్ రావు మంత్రా ,ముఖ్యమంత్రా? ఎస్ ఎల్ బి సీ ఘటన స్థలం లో ఉండాల్సింది రేవంత్ రెడ్డా ,హరీష్ రావా ? ప్రతిపక్షానికి కొన్ని పరిమితులు ఉంటాయి. పాలక పక్షం లో రేవంత్ ఉండి ఏం లాభం ? హరీష్ రావు పై చిల్లర ఆరోపణలను ఖండిస్తున్నాం. పదిహేను నెలల రేవంత్ పాలనలో అన్ని రంగాలకు 24 గంటల కరెంటు ఇచ్చినట్టు నిరూపిస్తే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా. నాణ్యత లేని కరెంటు తో మోటార్లు కాలిపోయే పరిస్థితి ఉంది. సీఎం మాటలను చూసి జనం నవ్వుకుంటున్నారు.

కేసీఆర్ ఇచ్చిందే ఇవ్వడం లేదు . కొత్తగా రేవంత్ కు ఇవ్వడం చేతనవుతుందా అని ప్రజలు అడుగుతున్నారు. సూర్యాపేటకు గతం లో వచ్చినవి ఎస్ ఆర్ ఎస్ పి జలాలే అని కాళేశ్వరం జలాలు కావని ఉత్తమ్ అంటున్నారు. మరి సూర్యాపేట కు ఇపుడు ఎస్ ఆర్ ఎస్ పి జలాలు ఎందుకు రావడం లేదు ? ఇసుక వ్యాపారం కోసమే కాళేశ్వరాన్ని ఎండ బెట్టారు. ఈ రోజు కూడా ప్రభుత్వం తలచుకుంటే మేడిగడ్డ నుంచి కాళేశ్వరం నీళ్లు ఎత్తిపోయవచ్చు.

కాళేశ్వరం నుంచి నీళ్లు ఎత్తిపోసి పంటలు ఎండిపోకుండా కాపాడవచ్చు. కేసీఆర్ ను బద్నామ్ చేసేందుకే కాళేశ్వరాన్ని ఎండబెట్టారు. సీఎం మాటలు ఒక్కటి కూడా ఆ హోదా కు దగ్గట్టు లేవు. కేవలం పదవిని కాపాడుకోవడానికి రేవంత్ మోడీతో అంట కాగుతున్నాడు. మోడీ ని పొగుడుతూ కిషన్ రెడ్డి ని రేవంత్ తిట్టడం ఓ పెద్ద డ్రామా. రాష్ట్ర బీజేపీని తిట్టడం వల్ల ఏదో పోరాడుతున్నానని రేవంత్ బిల్డప్ ఇస్తున్నారు. సీఎం చిల్లర మాటలు బంద్ చేసి ఎండుతున్న పంటలు కాపాడాలి.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

# కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది... కరువు తెచ్చింది..

## రాష్ట్రానికి బీఆర్ఎస్ రక్షణ కవచం- పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ● కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు





**గండిపేట్, మార్చి3 (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్లగూడ జాగిర్ ఉపసర్పంచ్ సుధాకర్ గౌడ్, హరికృష్ణ గౌడ్, ఉదయ్ గౌడ్, అనురాధ, మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని అన్నారు.

రాష్ట్రాన్ని కెసిఆర్ ఆదర్శంగా నిలిపితే కాంగ్రెస్ సంక్షోభంలోకి నెట్టిందని, ఏడాదికాలంగా ప్రజలకు ఏమి చేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రజలకు చేసిందేమీ లేదని మాటలు తప్ప చేతలు లేవని రుజువైందని ఒక్కొక్కటిగా కాంగ్రెస్ ప్రభుత్వం పై భ్రమలు తొలగిపోతున్నాయని, కాంగ్రెస్కు తగిన గుణపాఠం తప్పదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పతనం మొదలైందని కెసిఆర్ పదేళ్ల పాలన సబండ వర్గాలకు స్వర్ణ యుగం అయితే, రేవంత్ రెడ్డి పాలన చీకటి యుగమని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కరువు తండా వించేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే కనిపిస్తుందని,కేసీఆర్ పాలనలో చెరువులు వేసవిలో కూడా అలుగులు దుకాయాని అన్నారు. అసమర్ధ సీఎం ఆర్థిక వృద్ధికి గొయ్యి తీసి పాతరేశారన్నారు, దేశంలోనే అగ్ర భాగాన ఉన్న తెలంగాణను ఆఖరి స్థానానికి పడేసారన్నారు, గత ఏడాది పది శాతం నమోదైన జిఎస్టి వసూళ్లు ప్రస్తుతం కేవలం ఒకే ఒక్క శాతం వృద్ధికి పడిపోవడం సిగ్గుచేటైన విషయమని అన్నారు. చెత్త నిర్ణయంలతోనే తెలంగాణ ఆర్థిక రంగంలో ఈ విధ్వంసం అని మతిలేని ముఖ్యమంత్రి గోర తప్పిదాల వల్లే ఈ సంక్షోభం అని కార్తీక్ రెడ్డి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతుండడం ప్రజల హృదయ స్పందనకు నిదర్శనం అన్నారు. ముమ్మాటికి ఉప ఎన్నికలు తథ్యమని బి ఆర్ ఎస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగవ మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి వి.రాముడు యాదవ్, రవికుమార్, శాంతి నాయక్, వీరేందర్, సాయి, చందు, పెంటయ్య యాదవ్, ఇస్మాయిల్, కీర్తి కాంత్, మహేష్, జ్యోతి, మల్లీశ్వరి వినోద్, మాలిక్, మహేష్, మహేందర్, బాబురావు, శ్వేత, స్వరూప, భాగ్యలక్ష్మి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి సీజన్‌లో సమస్యలు లేకుండా చూస్తాం

## రైతుల ప్రయోజనాలే మాకు ముఖ్యం : మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి




**ఎల్‌బి నగర్, మార్చి3 (వార్త వేదిక సూర్య):**

మామిడి సీజన్ కి సంబంధించి అన్ని విభాగాల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం .. బాటసింగారం పండ్ల మార్కెట్ లో మామిడి దిగుమతులు వస్తున్న నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం కార్యాలయం ఆవరణలో మామిడి వ్యాపారస్తులు,సంబంధిత అన్ని శాఖల అధికారులు,మార్కెట్ సిబ్బంది,పాలకవర్గం తో కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మామిడి వ్యాపారులు సీజన్‌లో ఎదుర్కొంటున్న సమస్యలను, సలహాలను తెలియజేశారు. వారు తెలియపర్చిన సమస్యలకు అధికారులు పాలకవర్గం సమాధానం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద మామిడి దిగుమతులు ఎగుమతులు బాటసింగారం పండ్ల మార్కెట్ లో జరుగుతున్నాయని, ఈ సంవత్సరం ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామని రైతులు వ్యాపారులు, అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటా మన్నారు. కనీస వసతులు కలిపిస్తామని రైతులకు విశ్రాంతి వైద్య సేవలు,ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ వంటి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు.ఎప్పుడు లేని విధంగా ముందస్తు జాగ్రత్తలు చర్యలు చేపడతామని అన్నారు.

గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఒక కుటుంబంలా ఉండి ఎక్కడ సమస్య ఉన్న దగ్గరుండి పరిష్కరిస్తామని అన్నారు.అధిక కమీషన్లు వసూలు చేస్తే మార్కెట్ లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ అంజిరెడ్డి, ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు, ఫైర్ స్టేషన్ సీఐ యాదగిరి, మార్కెట్ వైస్ చైర్మన్ CH, బాస్కర చారి, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి L,శ్రీనివాస్, పాలక వర్గం సభ్యులు బండి మధుసూదన్ రావు,రఘుపతి రెడ్డి,జైపాల్ రెడ్డి, అంజయ్య,లక్ష్మి, నరసింహ, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, గణేశ్ నాయక్, మచ్చేందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం తో పాటు మార్కెట్ కమిటీ అధికారులు, పలువురు వ్యాపారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

### మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాల




**గండిపేట్, మార్చి3 (వార్త వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో అగ్నిమాపక కేంద్రం లేని కారణంగా స్థానికంగా అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్న నివారణకు చర్యలు తీసుకోవడంలో ఆలస్యం అవుతుందని మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాల అన్నారు. సోమవారం ఈ మేరకు స్థానికంగా అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా అగ్నిమాపక నిరోధక వాహనాలు అందుబాటులో లేవని సమయానికి ప్రమాద స్థానానికి రాకపోవడంతో ప్రమాద తీవ్రత పెద్ద ఎత్తున ఉంటుం దన్నారు. ఈ మేరకు స్థానికంగా అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల ధనరాజ్, ముఖ్య కార్యదర్శి గుట్టమీద నరేందర్, సీనియర్ నాయకులు అందే లక్ష్మణరావు, గోరుకంటి విటల్, ఉపేంద్రనాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, యాలాల కిరణ్, కందాడ ప్రవీణ్, సుమనలిని, షేక్ ఆరిఫ్, ఆరిఫ్ మహమ్మద్, సుమన్, యాలాల బెన్నీ, అశ్వక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న సీతారాం దూళిపాల





**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాభిప్రాయ సేకరణ ఎంతగానో ఉపయోగపడుతుందని మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాల అన్నారు. సోమవారం మున్సిపాలిటీ నాయకులు జి నరేందర్, కృష్ణల ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కులీ కుతుబ్ షాహి నగర్ కాలనీలో నిర్వహించారు. అందులో భాగంగా స్థానికంగా మంచినీటి సరఫరా సరిగా లేదని, కేవలం రెండు రోజులకు ఒకసారి అరగంట మాత్రమే వస్తుందన్నారు. దీంతో ట్యాంకర్లపై ఆధారపడితే ట్యాంకర్ల ధరలు విపరీతంగా పెంచుతున్నారని అన్నారు. అంతేకాకుండా స్థానికంగా ముష్కం చెరువుతో నిండిపోయి తీవ్ర దుర్గంధం, దోమల బెడద పెరిగిపోయిందన్నారు. త్వరలోనే చెరువు అన్యాక్రాంతం కానుందని కాపాడాలని అన్నారు. అంతే కాకుండా వీధి దీపాలు లేక స్థానికంగా దోమలు పెరిగిపోయాయని అన్నారు. సీసీ కెమెరాలు సైతం పనిచేయడం లేదని, దీంతో దిక్కు తోచడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల శ్రీకాంత్, జీ విటల్, మల్యాద్రి నాయుడు, ఉపేంద్ర నాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, షేక్ ఆరిఫ్, కందాట ప్రవీణ్, సుమ నలిని, బొడ్డు శ్రీధర్, రమణమూర్తి, భాస్కర్ గౌడ్, రేఖ, రామాంజనేయులు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించేందుకు ఉపాధ్యాయులు ఎంతో కష్టపడతారు: రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

## ఆఫీస్ సబార్డినేటర్‌గా సేవలు అందించిన జయమ్మ పదవీ విరమణ




**గండిపేట్, మార్చి3 (వార్త వేదిక సూర్య):** జడ్పిహెచ్ఎస్‌లో ఆఫీస్ సబర్డినేట్‌గా 25 సంవత్సరాలు విద్యార్థులకు ఎన్నో సేవలు చేశారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శివరాంపల్లి లోని జడ్పీహెచ్ఎస్ లో ఆఫీస్ సబార్డినేట్ ఇంకా పనిచేస్తున్న జయమ్మ సోమవారం పదవీ వివరణ పొందారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరు ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పాఠశాలకు విద్యార్థులకు ఎంతో సేవ చేశారని కొని ఆడారు. నిరంతరం విద్యార్థుల చదువు కొరకు కృషి చేశారని అన్నారు. జయం వాచ్ చేసిన సేవలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా మారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్, సరళమ్మ, రమాదేవి, రాజమహేందర్ రెడ్డి, జంగయ్య, కరుణాకర్, సురేష్, నరసింహ చారి, శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు






## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రేమ్ కుమార్ జన్మదిన వేడుకలు

**మొయినాబాద్,మార్చి3 (వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని చిలుకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ప్రేమ్ కుమార్, పుట్టినరోజు సందర్భంగాఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం శాలువా బొకేతో సన్మానించారు అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు జన్మదిన వేడుకలలో చిలుకూరు హిమాయత్ నగర్ తదితర గ్రామాల నుంచి నాయకులు మిత్రులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## బుద్వేల్ శ్రీరామ్ నగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

### నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి



**గండిపేట్, మార్చి3 (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ శ్రీరామ్ నగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి అన్నారు. సోమవారం శ్రీరామ్ నగర్ లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా డ్రైనేజీ కారణంగా ప్రజలు నివసించలేక పోతున్నారని అన్నారు. రోజుల తరబడి ఈ సమస్య ఇలాగే ఉందని సమస్యపై అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళ్ళ కిషోర్ రెడ్డి, సంతోష్, అనిల్ త్రిపాటి తదితరులు పాల్గొన్నారు.

## శివ సాయి నగర్ కాలనీలో మంచినీటి సమస్యలు పరిష్కరించాలి

### - జలమండలి అధికారులను కోరిన కాలనీవాసులు

**గండిపేట్, మార్చి3 (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివ సాయి నగర్ కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని పరిష్క రించాలని కాలనీ అధ్యక్షులు రంగస్వామి, రమణారెడ్డి, రామారావు, శివశంకర్,



స్థానిక మాజీ కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్లు అధికారులను కోరారు. ఈ మేరకు వారు అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవి నేపథ్యంలో స్థానికంగా మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. దీంతో ప్రజలు నీటి కోసం ప్రత్యామ్నాయ మార్గాలపై పడాల్సి వస్తుందన్నారు.ఈ మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడంతో వారు సానుకూలంగా స్పందించినట్లు వివరించారు.

## నేడు బౌద్ధనగర్ డివిజన్‌లోని కళ్యాణలక్ష్మి, షాది ముబరాక్ చెక్కులు పంపిణీ

**సికింద్రాబాద్ మార్చి 02(వార్త వేదిక సూర్య):** బౌద్ధనగర్ డివిజన్ వార్డ్ ఆఫీస్ కమ్యూనిటీ హాల్ లోని సోమవారం ఉదయం 10:30 గంటలకు కళ్యాణి లక్ష్మి షాది ముబరాక్ చెక్కులు పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ రానున్నారు. కావున ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







- జిల్లాలో పల్లెబాట కార్యక్రమం ఏర్పాటు
- నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

# ఇస్కిల్లలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి3 (వార్త వేదిక సూర్య):** పల్లె బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం 5:30 గంటలకి రామన్నపేట మండలం ఇస్కిల్ల గ్రామాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మొదటగా మండల స్థాయి అధికారులు అందరూ హాజరు కావాలని ఆదేశించారు.

గ్రామంలో సందర్శన చేస్తున్న క్రమంలో ట్రాన్స్ఫార్మర్లు ఎన్ని ఉన్నాయని ఎలక్ట్రిసిటీ ఏఈ ను అడిగి తెలుసుకోగా 09 ఉన్నట్లు తెలిపారు. గ్రామంలో పర్యటిస్తూ ఏఎన్ఎం తో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎక్కడ ఉందని, వెళ్ళే దారి వివరాలు అడుగగా మునిపంపుల లో ఉందని, గ్రామంలో ఎంత మంది బాలింతలు ఉన్నారని ఈడీడీలు ఎన్ని ఉన్నాయని, అప్పుడు వారు గ్రామంలో 8 మంది బాలింతలు ఉన్నారని తెలిపారు. గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని ఎంఈఓ ను అడిగి లేదా మీరు చెత్త ఇలా వేస్తున్నారు అని స్థానికులను అడగగ వారు చెత్త బండి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరు తప్పకుండా మున్సిపాలిటీ చెత్త బండిలోనే చెత్త వెయ్యాలని, తడి, పొడి చెత్త వేరు చేసి వేయాలని గ్రామ ప్రజలకు సూచించారు.

గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు వేడి చేసి చల్లార్చి తాగాలని సూచించారు. కలెక్టర్ ఇంటింటికి తిరిగే క్రమంలో ఇంటికి వచ్చాను లోపలికి రావచ్చా అని ఆప్యాయంగా అడుగుతూ వెంటనే రండి సార్ అని ప్రజలు ఇంట్లోకి రమ్మని కోరారు. కలెక్టర్ వారి యొక్క కుటుంబ వివరాలు అడిగి తెలుసుకొని మీకు ఎంతమంది కుమారులు వారు ఏం చేస్తారు ఎక్కడ ఉంటారు అని వారి వివరములు అడిగి తెలుసుకున్నారు. అప్పుడు ఆమె నా పెద్ద కొడుకు హైదరాబాదులో కారు నడిపిస్తాడు చిన్న కొడుకు ఊర్లో ఆటో నడిపిస్తాడు,పెద్ద కొడుకు పెళ్లి అయ్యింది, ఐదుగురం ఉన్నాము 30 కేజీల రేషన్ బియ్యం వస్తున్నాయని తెలిపారు. వారికి కరెంట్ బిల్లు మాఫీ రేషన్ బియ్యం వస్తున్నాయి గ్యాస్ సబ్సిడీ





వస్తుందని తెలిపారు. గ్రామంలో వలిమా బేగం అనే మహిళకు బోదకాలున్నది పెన్షన్ రావడంలేదని కలెక్టర్ కు చెప్పగానే కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారితో మాట్లాడి పెన్షన్ వచ్చే విధంగా చూడాలని తెలిపారు. వలీమా బేగంతో మాట్లాడుతూ కలెక్టర్ మీకు వ్యవసాయం ఉన్నదా ఉపాధి హామీ కూలికి వెళ్తున్నారా, ఇందిరమ్మ ఆత్మ భరోసా డబ్బులు వస్తున్నాయ అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఉపాధి హామీ పనికి వెళితే మీకు ఎన్ని డబ్బులు వస్తాయని అడగడం జరిగినది ఫీల్డ్ అసిస్టెంట్ కొలతలు సరిగా లెక్కిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ డబ్బులు వారానికి ఒకసారి ఇస్తున్నారా లేదా అని ఫీల్డ్ అసిస్టెంట్, ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకం కింద ఎల్డిపి వర్క్స్ జరుగుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. గ్రామంలో పురాతన బిల్డింగ్ ఉన్నందున మా గ్రామంలో కమ్యూనిటీ హాల్ లేదని చెప్పగానే వెంటనే కలెక్టర్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రపోజల్ తయారుచేసి పంపించవలసిందిగా ఏఈ ను కోరనైనది. కలెక్టర్ సుమధుర ఫౌండేషన్ వారు నిర్మాణం చేసిన పాఠశాలకు వెళ్లిన సందర్భంలో గ్రామంలో 7 వ తరగతి వరకే ఉన్నందున 8 వ తరగతి కావాలని గ్రామ ప్రజలందరూ కోరగా కలెక్టర్ వెంటనే ఎంఈఓ తో మాట్లాడి 8వ తరగతికి సంబంధించిన ప్రపోజల్స్ పంపించవలసిందిగా ఆదేశించారు. స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ గా తో ఫోన్లో మాట్లాడి సత్వరమే పరిష్కరిస్తానని కలెక్టర్ తెలిపారు.

మీరు 8వ తరగతి బిల్డింగ్ కట్టుకోవచ్చని తెలిపారు. గ్రామ ప్రజలు మా గ్రామానికి బస్సు సౌకర్యం లేదు చదువుకోడానికి విద్యార్థిని విద్యార్థులు రామన్నపేట వెళ్లడానికి చాలా ఇబ్బందులకు గురవాల్సి వస్తుంది ఆడపిల్లలు స్కూల్ మానేసి ఇంటి దగ్గర ఉంటున్నారని చెప్పిన వెంటనే కలెక్టర్ రీజినల్ మేనేజర్ ఆర్టీసీ నల్గొండ తో ఫోన్లో మాట్లాడి వెంటనే ఉదయం మరియు సాయంత్రం గ్రామపంచాయతీకి బస్సు పంపించవలసినదిగా ఆర్ఎం ను ఆదేశించారు. సుమధుర ఫౌండేషన్ వారు నిర్మించిన స్కూల్ ని సందర్శించిన క్రమంలో స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, డిజిటల్ క్లాస్ రూమ్స్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ చాలా బాగున్నాయి అని అభినందించారు. అలాగే అంగన్వాడి సెంటర్ లో కూడా 42 మంది పిల్లలు ఉన్నారని అంగన్వాడి టీచర్ తెలిపారు. వారికి పౌష్టికాహారం సరిగా ఇస్తున్న రాలేదని అడిగి తెలుసుకుని వారు పౌష్టికాహారం చాలా మంచిగా ఇస్తున్నామని తెలిపారు.

అంగన్వాడీలో బాలింతలు భోజనం చేయడానికి ఏమైనా ఇబ్బంది పడుతున్నారా అని అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అంగన్వాడి టీచర్ ఎలాంటి ఇబ్బందులు లేదు సార్ ఇక్కడ వచ్చి తిని వెళ్తున్నారని వాళ్లకు సరిపోను పాలు అందిస్తున్నార లేదా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకి సమయానికి స్నాక్స్ ఇస్తున్నారా అని అడిగారు.

పాఠశాలల్లో పిల్లలు ఆడుకోవడానికి గేమ్స్ పీరియడ్ ఎంతసేపు ఉన్నదని టీచర్ ని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రజలు ఈ మధ్యకాలంలో కొత్త సిసి రోడ్ వేయడం జరిగిన సార్ దానికి రెండు వైపులా మట్టి పోయాలని చెప్పగానే పంచాయతీరాజ్ ను వెంటనే మట్టి పోసి సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. గ్రామంలో దోమలు ఎక్కువగా ఉన్నాయని కలెక్టర్ కు చెప్పగానే వెంటనే ఎంపీడీవో తో మాట్లాడి స్పెషల్ డ్రైవ్ పెట్టి ఈరోజు అన్ని కాలనీలలో డ్రైనేజీలు క్లీన్ చేయాలని ఆదేశించారు.

గ్రామంలో ప్రజలందరూ బర్రెలు, గొర్రెలు ఈ గ్రామంలో వెయ్యి పైగా ఉంటాయని ఒక క్యాంపు ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పగానే వెంటనే జిల్లా పశు వైద్య అధికారితో ఫోన్లో మాట్లాడి వెంటనే ఇస్కిల్ల గ్రామపంచాయతీలో ఒక క్యాంపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బండెల రాజు ఇంటికి వెళ్ళినప్పుడు నేను నిరుపేద కుటుంబానికి చెందిన వాడిని అని సీఎం రిలీఫ్ ఫండ్ కింద డబ్బుల గురించి అప్లై చేసుకున్నాను సార్ నాకు ఇప్పించాలని కోరగా వెంటనే మీయొక్క సమస్యను పరిష్కారం చేస్తానని తెలిపారు. బండెల పరుశరం అనే వ్యక్తికి బర్త్ సర్టిఫికెట్ లేదని చెప్పగానే వెంటనే తహసిల్దార్ తో చెప్పి మీ సేవలో అప్లికేషన్ లేట్ బర్త్ సర్టిఫికెట్ అని దరఖాస్తు చేయించమని సలహా ఇచ్చారు. దరఖాస్తు చేసిన తర్వాత వెంటనే ఆర్డీవో తో మాట్లాడి బర్త్ సర్టిఫికెట్ వచ్చే విధంగా చూడాలని ఆదేశించారు. గ్రామ పర్యటన ముగించుకుని తిరిగి నర్సరీ సందర్శించిన సమయంలో నర్సరీలో మొక్కలు పెరగడం లేదని మీరు విత్తనాలు పెట్టారా లేదా అని విత్తనాలు పెడితే ఇంతవరకు ఎందుకు పెరగడం లేదని పంచాయతీ సెక్రెటరీ, టెక్నికల్ అసిస్టెంట్ ని అడిగి తెలుసుకున్నారు. ఖర్జూరాలు చెట్లకు అన్ని మచ్చలు వస్తున్నాయి ఎందుకు వస్తున్నాయని టెక్నికల్ అసిస్టెంట్ని అడిగారు. మీరు నర్సరీ సరిగా మెయింటైన్ చేయడం లేదు అక్టోబర్ నుండి మార్చ్ వరకు మొక్కలు ఎందుకు పెరగడం లేదు అని తెలిపారు. కలెక్టర్ వచ్చి చెప్తేనే మీరు సీడ్ మారుస్తారా నేను చెప్పకుండా మీరు సీడ్స్ మారవలేరా ?? అని పంచాయతీ సెక్రెటరీ, టెక్నికల్ అసిస్టెంట్ లను అడిగారు. మీరు వెంటనే నర్సరీని బాగా డెవలప్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిపిఓ సునంద, మండల స్థాయి అధికారులు ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్, తహశీల్దార్ లాల్ బహదూర్, పంచాయతీ రాజ్ ఏఈ గాలయ్య, మండల వ్యవసాయ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలుసుకున్నారు. ఓపెన్ స్పేస్ ప్లాట్లలో చెత్త వేసిన వారికి నోటీసులు ఇచ్చి వెంటనే క్లీన్ చేయించాలని పంచాయత్ సెక్రటరీ ను ఆదేశించడమైనది. ఇంటింటికి తిరిగిన క్రమంలో ప్రజలతో మాట్లాడి మీకు రోజుకు ఎన్ని గంటలు నీళ్లు ఇస్తున్నారు, రేషన్ బియ్యం వస్తున్నాయా ,కరెంటు సబ్సిడీ వర్తిస్తుందా, గ్యాస్ సబ్సిడీ వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు, వారు రేషన్ బియ్యం వస్తున్నాయి కరెంటు సబ్సిడీ అందుతుందని తెలిపారు. ఒక వ్యక్తికి గ్యాస్ కనెక్షన్ లేదని ఇప్పించమని కలెక్టర్ ను కొరగా కలెక్టర్ మీరు వెంటనే మీ సేవలో ధరఖాస్తు అప్లై చేసుకోండి అని చెప్పి సివిల్ సప్లై అధికారితో ఫోన్లో మాట్లాడి వారి యొక్క దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

గ్రామ పర్యటనలో భాగంగా కలెక్టర్ ప్రజల వద్దకు వెళ్ళి అమ్మ మీ ఇంటికి వచ్చాము మీకు రైతు భరోసా వస్తుందా అని అడగానే వస్తున్నది సమాధానం ఇచ్చారు. కొత్త రేషన్ కార్డులో మా కూతురు పేరు నమోదు కాలేదు అని తెలుపడం తో వెంటనే తహశీల్దార్ తో మాట్లాడి కూతురు పేరు వచ్చే విధంగా చూడాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు.

ప్రజలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్య ఉందని కలెక్టర్ కు చెప్పగానే వెంటనే పంచాయతీరాజ్ ఏఈ ను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఎస్టిమేషన్ వేసి పూర్తి చేయవలసిందిగా ఆదేశించడమైనది. అదేవిధంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో చెత్త బండి తిరగడం






## శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో వీడ్కోలు సమావేశం

**రామన్నపేట,మార్చి3 (వార్త వేదిక సూర్య):**
రామన్నపేట మండల కేంద్రంలోని జెపి ఫంక్షన్ హాల్లో సోమవారం వీడ్కోలు పార్టీ ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పానకంటి భాస్కరరావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి దేశ భవిష్యత్తుకు నేటి యువతరం ముందంజలో ఉండాలని జీవితములో ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీదేవి మేడం మరియు చేపూరి సతీష్ కుమార్ , దేవేందర్ రావు, లింగస్వామి, శ్రీశైలం, జర్నలిజం ఫ్యాకల్టీ డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ జర్నలిజంలో అనేక అవకాశాలు ఉన్నాయి కావున వాటిని అన్నిటిని అందిపుచ్చుకోవాలని కోరారు. వీరితో పాటు రిజ్వాన, ఉదయశ్రీ, శ్వేత,సయ్యద్ , సునీల్, కిరణ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం


**వలిగొండ, మార్చి 3 (వార్తా వేదిక సూర్య):**
మండల పరిధిలోని ఆరూర్ గెమానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సుంకిశాల పరమేశ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో మృతునితో చసదువుకున్న చిన్ననాటి మిత్రులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 43 వేల



రూపాయల ఆర్థిక సాయాన్ని సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలుక మర్రి నరసింహ చారి,అంబాల రమేష్, సుక్క ముత్యాలు, చాడ కృష్ణ, మర్రి అశోక్,బాసాని సైదులు, సల్ల పర్వతాలు, బుర్ర నరసింహ, చిలుక మర్రి రవి కుమార్,పడిగం మహిపాల్, జోగు చంద్రశేఖర్, కసిరబోయిన సత్యనారాయణ, పైళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**వలిగొండ, మార్చి 3 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రి పాలై చికిత్స పొందిన బాధితులకు వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో విడుదలైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తాడూరి



బాలమ్మకు 9 వేల రూపాయలు మరియు పన్నాల ఉమారాణి కి 26 వేల రూపాయల చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బతి వెంకటేశం గౌడ్, జిల్లా నాయకులు బద్దం సంజీవరెడ్డి, వలిగొండ సింగిల్ విండో డైరెక్టర్ ఉండాడి సత్యనారాయణ, మాజీ కోఆప్షన్ సభ్యులు కాసుల లింగస్వామి, భీమనబోయిన సురేష్, వరికుప్పల నరసింహ, గంగాపురం సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# అన్నెపర్తి జ్ఞానసుందర్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

**నాలుగు దశాబ్దాలుగా పైగా కాంగ్రెస్ పార్టీకి సేవలు - గతంలో ఎమ్మెల్యే టిక్కెట్ వచ్చినట్లే వచ్చి చేజారిన వైనం**

**మోత్కూరు, మార్చి3 (వార్త వేదిక సూర్య):**
గత 43 ఏళ్లుగా ఎన్. ఎస్. యు. ఐ నుంచి నేడు పి.సి.సి అధికార ప్రతినిధిగా ఎదిగిన అన్నెపర్తి జ్ఞాన సుందర్ బడుగు బలహీన వర్గాల సమస్యలపై ప్రజల మధ్యలో ఉంటూ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జ్ఞాన సుందర్ ఆదివారం నాడు మోత్కూరులో "వార్త వేదిక సూర్య ప్రతినిధి "తో పార్టీకి అందించిన సేవలను గురించి పాలుపంచుకున్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఆయన పాఠశాల విద్యార్థి దశ నుంచే డిగ్రీ , పీజీ కళాశాల స్థాయి వరకు ఎన్ .ఎస్. యు. ఐ లో బాధ్యతలు నిర్వర్తించిన జ్ఞాన సుందర్ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ జీవితాంతం పార్టీకి అభివృద్ధి కోసం కృషి చేస్తూ మరోపక్క పదేళ్ల బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండబెట్టిన నాయకుడు జ్ఞానసుందర్ ఒకపక్క న్యాయవాది చేపడుతూనే మరోపక్క రాజకీయాలలో తనదైన శైలిలో ప్రజా సమస్యలను స్పందించే వాటిలో ముందుంటారు. బి.ఆర్. ఎస్.,బి.జె.పి. పార్టీ నాయకులు సైతం తమ పార్టీలోకి చేరాలని ఆహ్వానించిన సున్నితంగా వారి అభ్యర్థనను తిరస్కరించారు. నియోజవర్గం లోని ప్రతి గ్రామంలో ప్రజా సమస్యలపై అలుపెలేని ఉద్యమాలు చేసిన చరిత్ర జ్ఞాన సుందర్ ధి. ఆయన పోరాట స్ఫూర్తిని గుర్తించి 1994 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట టికెట్ ఇచ్చింది. కానీ.. తెలుగుదేశం పార్టీ పక్షాన ఆకారపు సుదర్శన్ అభ్యర్థిని నిలబెట్టారు. జ్ఞాన సుందర్ గెలుస్తారని కాంగ్రెస్ లో అప్పట్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన కీలకమైన ఒకరిద్దరు ముఖ్య కాంగ్రెస్ నాయకులు తనపై కుట్రపన్ని వచ్చిన ఎమ్మెల్యే టిక్కెట్ క్యాన్సిల్ చేయించి



అతనిపై బలహీన వర్గాల చెందిన వ్యక్తిని నిలబెట్టారని జ్ఞాన సుందర్ ఆవేదన వ్యక్తంచేశారు. జ్ఞాన సుందర్ ఉద్యమాలను గుర్తించి నాటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వై. ఎస్.రాజశేఖర్ రెడ్డి 2009 సం..లో ఎన్నికల ముందు జరిపిన సర్వేలో తుంగతుర్తి నియోజకవర్గం జ్ఞాన సుందర్ కు మొదటి స్థానంలో ఉన్నావని.. నీకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తున్నానని ఏర్పాటు చేసుకో అని ఆ సమయంలో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోమటి రెడ్డి రాజ గోపాల్ రెడ్డి చరవాణికి చేసి చెప్పినట్లు జ్ఞానసుందర్ చెప్పుకొచ్చారు. ఆ సమయంలో కూడా నాకు టికెట్ రాకుండా ఓ మాజీ మంత్రి నా అభ్యర్థి తత్వాన్ని వ్యతిరేకించడంతో మళ్లీ టికెట్ రాకుండా మొండి చెయ్యి అయ్యిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రెండోసారి అధికారం వస్తే ఎమ్మెల్సీ చేస్తానని సీఎం క్యాంప్ ఆఫీస్ పిలిచిన అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. దురదృష్టవశాత్తు ఆయన ఆకాలమరణంలు టికెట్ చేజారిన అనివార్య పరిస్థితులు ఎమ్మెల్యే టికెట్లు చేజారిన మొక్కవోని ధైర్యంతో కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించడం ఆయన రహస్య సహజం. 2018, 2023 సం...లో ఎమ్మెల్యే టిక్కెట్ వచ్చినట్లే వచ్చి చేజారిపోయింది. తాను ఎక్కడున్నా నియోజకవర్గ ప్రజా సమస్యలను , కార్యకర్తలు,మిత్రులు ద్వారా తెలుసుకోని వారి కష్ట సుఖాలలో ఉంటూ బాగా స్వాములై ఆ సమస్యలపై అధ్యయనం చేసి, అధికారులకు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసేవారు. మారుమూల ప్రాంతాల పల్లెనిద్ర చేసి వారి సమస్యలను తెలుసున్నారు. ప్రధానంగా ఒక ప్రక్క ఉద్యమాలు మరోపక్క న్యాయవాది వృత్తి చేపడుతూనే తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేస్తూ నియోజక వర్గంలో చాలా గ్రామాలకు ప్రజలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఏలాంటి మచ్చలేని ప్రజా సమస్యలను గుర్తించి ఆలోచించే నాయకులను తుంగతుర్తి నియోజకవర్గంలో ఒకరున్నారని నిదర్శనం. ఈనెల 20న ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో జరిగే అవకాశం అన్నె పర్తి జానసుందర్ కు ఎస్సీ కోటాలో ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలని ఆయన కార్యకర్తలు , అభిమానులు కోరుతున్నారు.

## అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్పది

**మోత్కూరు, మార్చి3 (వార్త వేదిక సూర్య):**
అన్ని ధానాలలో కన్నా అన్ని దానం చేయడం గొప్పతనమని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ × ఛైర్మెన్ గుండగోని రామచంద్రు గౌడ్ అన్నారు. ప్రతి సోమవారం ఆలయం నిర్వహించే అన్నదానం భాగంగా నేడు స్థానిక ఎస్.ఐ నాగరాజు – ఉమారాణి దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అలయ కమిటీ ఉపాధ్యక్షుడు బుర్ర యాదయ్య, కమిటీ సభ్యులు బయ్యని రాజు, చేతరాశి అంజయ్య, కోమటి మత్స్య గిరి, పట్టురి అంజయ్య పోలోజు శేఖర చారి , గనగాని నర్సింహ్మ ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 03-03-2025, సోమవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 16,77,910/-**

**శ్రీ స్వామి వారికి 1800 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 90,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 35,400/- |
| కైంకర్యములు | - | 400/- |
| సుప్రభాతం. | - | 6,900/- |
| బ్రేక్ దర్శనం. | - | 40,500/- |
| వ్రతాలు | - | 1,13,600/- |
| వాహన పూజలు | - | 8,200/- |
| VIP దర్శనం | - | 1,80,000/- |
| ప్రచారశాఖ | - | 19,700/- |
| పాతగుట్ట | - | 28,240/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 1,62,000/- |
| యాదఋషి నిలయం | - | 44,860/- |
| సువర్ణ పుష్పార్చన | - | 75,200/- |
| శివాలయం | - | 9,300/- |
| శాశ్వత పూజలు. | - | 30,000/- |
| పుష్కరిణి | - | 550/- |
| ప్రసాదవిక్రయం | - | 8,17,320/- |
| లాకర్స్ | - | 280/- |
| అన్నదానం | - | 15,460/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | Nill |
| ఇతరములు | - | Nill |








## నేటి నుండి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**భూదాన్ పోచంపల్లి, మార్చి3 (వార్త వేదిక సూర్య):** మండలంలోని కనుముకుల గ్రామంలో శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది. ఆలయాన్ని రంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల కోసం భారీ ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఈనెల 4 నుండి 9వ తేదీ వరకు బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి సోమవారం తెలిపారు. ఈ నెల 4న క్షీరాభిషేకం, 5న ధ్వజారోహణం,6న స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం,7న 108 కలశములతో క్షీరాభిషేకం, 8న లక్ష పుష్పార్చన, 9న చక్రస్నానం ప్రత్యేక పూజ కార్యక్రమాలు, మహా అన్న ప్రసాదం జరుగునని తెలిపారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .

## ఘనంగా బసవ లింగేశ్వర స్వామి రథోత్సవం

**భూదాన్ పోచంపల్లి, మార్చి3 (వార్త వేదిక సూర్య):** మున్సిపల్ పరిధిలోని బసవలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమ వారం స్వామివారి రథోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పూలతో అందంగా అలంకరించిన రథంపై స్వామివారిని ప్రతిష్టింపజేసి పురవీధుల గుండా రథం ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. మహిళల కోలాట ప్రదర్శనలు,



అందరినీ ఆకట్టుకున్నాయి. ఆలయంలో రుద్రాభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. స్వామివారిని దర్శించుకొని భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఏనుగు మహిపాల్ రెడ్డి , మాజీ సర్పంచ్ మును కుంట్ల బాలచంద్రం గౌడ్, ధర్మకర్తలు వనం లక్ష్మణ్, కర్నాటి పురుషోత్తం, సిద్ధగోని మహేష్, నోముల యాదిరెడ్డి, మైసగోని మహేష్ , కొండమడుగు చంద్రయ్య , కప్పల ప్రేమ్ కుమార్, జింకల జయసూర్య, గాజుల కళావతి, ఒంటెద్దు యాదయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండో రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**రామన్నపేట,మార్చి3 (వార్త వేదిక సూర్య):** ఈనెల ఒకటి రెండు తేదీల్లో హైదరాబాద్ యూసుఫ్ గూడా లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 13వ ఓపెన్ స్టేట్ లెవెల్ టైక్వాండో ఛాంపియన్షిప్లో మండలానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను




చాటుకున్నారు మండలం లోని ఉత్త టూరు గ్రామానికి చెందిన పట్టడి దీక్షిత్ అండర్ 37 కేజీల స్పారింగ్ విభాగంలో కాంస్య పథకాన్ని సాధించిన పట్టణానికి చెందిన సాల్వేరు శ్రీజన్ బాలుర సబ్ జూనియర్ అండర్ 23 కిలోల విభాగంలో కాంస్య పథకాన్ని సాధించాడు. అలాగే కామిశెట్టి శాన్వి బాలికల జూనియర్ అండర్ 45 కిలోల విభాగంలో రజత పథకాన్ని గెలుపొందారు టైక్వాండో క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ ప్రవీణ్ కుమార్ సీనియర్ మాస్టర్ పీ సుధాకర్ కోచ్ పి ఫణీంద్ర కుమార్ అభినందించారు.

## జిల్లాల రాజిరెడ్డిని పరామర్శించిన బీర్ల ఐలయ్య

**ఆత్మకూర్ యమ్,మార్చి3 (వార్త వేదిక సూర్య):** మండల కేంద్రం లో అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు,పి ఎ సీ యస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి సోదరుడు రాజిరెడ్డిని ప్రభుత్వ విప్,శాసన సభ్యులు బీర్ల ఐలయ్య పరామర్శించి వారి యోగ క్షేమాలు తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎల్లంల సంజీవ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహచారి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టేకోల హన్మంతు,పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు గడ్డం హరీష్ మధుసూదన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.







## కలెక్టర్ ఆదేశాలతో పనులు పూర్తి

### - కలెక్టర్‌కి రిపోర్ట్ చేసిన అధికారులు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మార్చి3 (వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని ఇస్కిళ్ల గ్రామంలో పల్లె బాట కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయగా పలు సమస్యలు ప్రజలు కలెక్టర్ దృష్టికి రాగానే సాయంత్రం లోగా పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశించారు. గ్రామ పర్యటనలో భాగంగా ప్రజలు గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పూర్తిగా పనిచేయడం లేదని, శానిటేషన్ సక్రమంగా లేదు, ఓపెన్ స్పేస్ ప్లాట్లలో ఎక్కువగా పిచ్చి మొక్కలు ఉన్నాయని చెప్పగానే కలెక్టర్ వెంటనే ఎంపీడీవో ను పిలిచి ఈ సాయంత్రం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు శానిటేషన్ పనులు పూర్తి చేయాలని ఎంపీడీవో ను ఆదేశించారు. వెంటనే ఎంపీడీవో శానిటేషన్ సిబ్బందిని అందర్నీ పిలిపించి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఓపెన్ స్పేస్ ప్లాట్లలో చిత్తచెదారంను క్లీన్ చేసిన ఫొటోస్ ను కలెక్టర్ కు పంపించి రిపోర్ట్ చేశారు.











## తులం బంగారం ఎప్పుడు ఇస్తారు..?

### సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్

**సికింద్రాబాద్, మార్చి3 (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం ఎప్పుడూ ఇస్తారని మాజీ డిప్యూటీ స్పీకర్ సికిం ద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బౌద్ధనగర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణి లక్ష్మి షాది ముబారాక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు అందచేశారు.

ఈ సందర్భంగా సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెర వేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్, సీతాఫాల్మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల, అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని లక్ష్మి ప్రసన్న శ్రీనివాస్, మెట్టుగూడ డివిజన్ కార్పొరేటర్ రాసూరి సునిత,మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో తొర్రూరు పట్టణవాసులకు చర్లబావి నీళ్లు అందుబాటులోకి

**తొర్రూర్, మార్చి3 (వార్త వేదిక సూర్య):** తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని ఫిబ్రవరి 12వ తారీఖున తొర్రూర్ పట్టణంలోని చర్ల బావి హరిపిరాల రోడ్డులోని బావులను సందర్శించి బావులను శుద్ధి చేసి పట్టణ ప్రజలకు తాగునీటి నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలకు తాగునీటి సమస్యలు ఎటువంటి వచ్చిన నా దృష్టికి గాని అధికారుల దృష్టికి గాని ఆ యొక్క ప్రాంత నాయకులకు గానీ తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తు వేసవిలో రైతులకు సాగునీరు మరియు



ప్రజలకు తాగునీరు అందించాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించగా కమిషనర్ చెర్ల బావిని శుద్ధి చేయించి పట్టణ ప్రజలకు అందించడం జరుగుతుంది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొర్రూర్ మండలంలో వేసవిలో త్రాగునీరు, ఎటువంటి విద్యుత్ సమస్యలు లేకుండా సంబంధిత అధికారులతో చర్చించి నిరాటకంగా సేవలం దించడానికి మీ ఎమ్మెల్యేగా ఎప్పటికీ అందుబాటులో ఉంటానని అన్నారు.

## బిజేఎంసీలో ఎల్ఆర్ఎస్‌పై సమావేశంలో పాల్గొన్న కమిషనర్ శరత్చంద్ర

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిం చడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర తెలిపారు. సోమవారం ఈ మేరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్ర పరిశీలనపై సమావేశాన్ని నిర్వహించారు. అందులో భాగంగా జీవో 28 గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై 25% రాయితీ కల్పించిందన్నారు. ఇదివరకే ఫీ ఇంటిమేషన్ లెటర్ వచ్చిన వారికి కూడా 25% రాయితీ ఇచ్చి మళ్లీ ఫీ ఇంటిమేషన్ లెటర్ ఇస్తారన్నారు. కార్పొరేషన్ పరిధిలో విస్తృతస్థాయిలో ప్రచారం, కాల్ సెంటర్, హెల్ప్




డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రోహిబిషన్ అండ్ ల్యాండ్స్ వాటర్ బాడీ స్కూల్ 200 మీటర్లకు బయట ఉన్న వాటిని తక్షణమే గుర్తించి ఈ నెల 31 వరకు క్షేత్ర పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో అధికారులు సెక్షన్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్లు, ఆపరేటర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, రిసోర్స్ పర్సన్లు, డెవలపర్లు తదితరులు పాల్గొన్నారు.





## సాయి చైతన్య ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**మోత్కూరు, మార్చి3 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలో సాయి చైతన్య ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యమంత్రిగా పి.సింధూజ, హోం శాఖ మంత్రిగా ,ఎం.రాం చరణ్గా, విద్యాశాఖ మంత్రిగా, పి.రాంతేజ్, ఆర్థిక మంత్రి గా, జె.శివ రవాణా మంత్రి గా, చంద్రశేఖర్,కలెక్టర్ గా సాయిశ్రీ, , జాయింట్ కలెక్టర్ గా ప్రణతి, డి.ఈ.ఓ గా భవ్య ప్రిన్సిపాల్ గా బి. సుదీప్తి, కరస్పాండెంట్ గా ఎస్.దివ్య వారివారి పాత్రలను విద్యార్థులు ఒకరోజు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్, బుట్టెడ్డి కవిత, డైరెక్టర్, బి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా , మంత్రులుగా అధికారులుగా పాత్ర పోషిస్తే ఎలా ఉంటుందో ఏడాదిలో ఒకరోజు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం ద్వారా విద్యార్థులు అధి కారులకు, ఉపాధ్యాయుల, మంత్రులను ఏలా గౌరవించాలో గౌరవ మర్యాదలు తెలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు నిలిగొండ సైదులు, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ మరమ్మతుల కొరకై కొండాపురం గ్రామస్తులకు ప్రముఖ వ్యాపారవేత్త 50 వేలు ఆర్థిక చేయూత

**మోత్కూరు,మార్చి3 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామస్తులు మంచినీటి సమస్యతో గత మూడు నెలల నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మోత్కూరుకు వెళ్లి తెచ్చుకోవల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త



ఏగమాటి రాంరెడ్డికి తెలియపర్చగా ఆయన తక్షణమే 50వేల రూపాయలు ఆర్థిక సాయం ఆ గ్రామస్తులకు అందించారు. గతంలో ఇక్కడ వాటర్ ప్లాంట్ ఉన్నదని..అది పూర్తిగా చెడి పోవడంతో మరమ్మతులు నిర్మాణానికి సహకరించిన వ్యాపారవేత్త రాంరెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, వ్యాపారవేత్త బిట్ల బాబు, మండల కాంగ్రెస్ నాయకులు పైళ్ల నర్సిరెడ్డి, కారు పోతుల వెంకన్న గౌడ్, నీల వెంకటేష్, గ్రామస్తులు బీసు శ్రీనివాస్, బీసురవి, మన్నెవెంకటేష్, బీసు ప్రశాంత్, మన్నె సత్యనారాయణ, బండారు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వెడల్పులో అందరికి సమన్యాయం జరగాలి: యాకుబ్ రెడ్డి

**మోత్కూరు, మార్చి3 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ జరుగుతున్న రోడ్డు వెడల్పు పనుల్లో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి ఆరోపించారు. సోమవారం నాడు ఆయన విలేకరు లతో మాట్లాడుతూ ఈ రోడ్డు వెడల్పు పై మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ సమక్షంలో మొదటగా రోడ్డు ఇరువైపుల 50 ఫీట్లు వెడల్పు చేయాలని అనుకున్నారని...అప్పట్లో కొంతమంది నాయకులు ప్రజల విజ్ఞప్తి పరిగణనలోకి 40 ఫీట్లు వెడల్పు చేయాలని తీర్మానం చేశారని..



ప్రసుతం స్థానిక అంభేత్కర్ చౌరస్తా కొత్త బస్టాండ్ వరకు 25- 30 ఫీట్లు పరిమితం చేశారని అన్నారు. 40 ఫీట్లు రోడ్డును కొంత తగ్గించడం వల్ల ప్రజలకు మళ్ళీ అసౌకర్యంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే రోడ్డు వెడల్పు కై సరిచేసి రోడ్డు వెంట ఉన్న ప్రజలందరికీ సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా పట్టణంలో రోడ్డు న్యాణ్యత లోపిస్తున్న అధికా రులు చోద్యం చూస్తున్నారని అన్నారు. రోడ్డు వెడల్పు సరి చేయ కుంటే ఉన్నతాధికారులు దృష్టికి తీసుకపోతామన్నారు..

## మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖాజామొయినుద్దీన్‌ను కలిసిన రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సంగేరి మల్లేష్ నాయకులు

**మొయినాబాద్,మార్చి3 (వార్త వేదిక సూర్య):** మొయినాబాద్ మున్సిపల్ కమీషనర్ ఖాజామొయినుద్దీన్ ను సోమవారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్ నగర్ గ్రామంలో గల కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా




కురుమ సంఘం అధ్యక్షులు సంగేరి మల్లేష్ నాయకులతో కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బొకేతో సన్మానించారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీపిస్తున్న ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి సమస్యలు పరిష్కరించాలన్నారు. అదే విధంగా గ్రామాలలో పారిశుధ్యంపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంద్రూ, మక్బూల్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









## ఎమ్మెల్యే మందుల సామేల్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన వల్లాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నల్లగొండ టౌన్,మార్చి3 (వార్త వేదిక సూర్య):**
వల్లాల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతి శంభులింగేశ్వర స్వామి వారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం నిర్వహించే ఆంజనేయ స్వామి వారి ప్రభలకు ముఖ్య అతిథిగా తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ని వల్లాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆహ్వానించారు. సోమవారం తిరుమలగిరి పట్టణ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ని మర్యాద పూర్వకంగా కలిసి వల్లాల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పార్వతి శంభులింగేశ్వర స్వామి వారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం జరిగే ఆంజనేయ స్వామి ప్రభల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరు కావాలని వల్లాల గ్రామ మాజీ సర్పంచ్ భూపతి వెంకన్న మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్,జిల్లా నాయకులు పెరుమాండ్ల నరేష్,ప్రముఖ సామాజికవేత్త చిటిప్రోలు సుధాకర్,మండల నాయకులు పుల్లూరి దేవేందర్,గుండ్లపల్లి శంకర్,నాగరాజు,కడారి అంజయ్య,భూపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చలిదోన లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద కొబ్బరికాయల వేలంపాట

**నాంపల్లి, మార్చి3 (వార్త వేదిక సూర్య):** మండలంలోని తుంగపాడు గౌరారం గ్రామ పంచాయతీ పరిదీ గల కొండ పై వెలసిన శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 9నుంచి 13 వరకు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయం వద్ద దేవాదాయశాఖ అధికారులు ఒక సంవత్సరానికి కొబ్బరికాయల అమ్మకానికి సోమవారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో 16 మంది పాల్గొనగా తుంగపాడు




గ్రామానికీ చెందిన కసిరెడ్డి శీను రూ.5.85 లక్షలకు వేలం పాటలో అమ్మకాన్ని దక్కించు కున్నట్లు దేవాలయ కార్య నిర్వహణ అధికారి జల్లెపెల్లి జయరామయ్య తెలిపాడు. ఈ కార్యక్రమంలో వట్టికోటి రవి, కొమ్ము బిక్షం, దండిగా నర్సింహ, నేతల్లా కొండల్, మేకల దేవేందర్ , పచ్చిపాల ఆంజనేయులు, పులకారం వెంకటయ్య , సిలువేరు బిక్షం, ముమ్మడి కృష్ణారెడ్డి తుంగపాడ్, గౌరరం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కట్టుదిట్టంగా ఇంటర్ పరీక్షలు

### - జిల్లా కలెక్టర్ తేజస్

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి3 (వార్త వేదిక సూర్య):**
జిల్లాలో మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఇంటర్ మిడియేట్ వార్షిక పరీక్షలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సూర్యాపేటలో 13 పరీక్ష కేంద్రాలు, కోదాడలో 8, నడిగూడెంలో 2,హుజూర్నగర్‌లో 2,మఠంపల్లిలో 1, నేరేడు చర్లలో 1,తిరుమలగిరి లో 2,తుంగతుర్తిలో 2,ఆత్మకూరు (ఎస్ )మండలంలో 1 పరీక్ష కేంద్రం



జిల్లాలో మొత్తం 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాన్ని ఒక్క రోజు ముందుగానే చూసుకోవాలని అలాగే ప్రతిరోజూ పరీక్ష కేంద్రానికి ఒక్క గంట ముందుగానే చేరుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూచించారు.

## రంజాన్ మాసం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు చేస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్

**దేవరకొండ, మార్చి3 (వార్త వేదిక సూర్య):**
పవిత్ర రంజాన్ మాసం ప్రారంభోత్సవం సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలోని ముస్లిం సోదరసోదరీమణులకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని పేర్కొన్నారు. సేవా దృక్పథానికి,



సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకోవడం ఆయన సంతోషకరమని అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతీ కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరియలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రభుత్వం ఇండ్ల స్థలాలకు ఇచ్చిన భూమిని వెంటనే పట్టాలున్న లబ్ధిదారులకు అప్పగించాలి

### జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి డిమాండు

**నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి3 (వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాలకు ఇచ్చిన భూమిని వెంటనే పట్టా లున్న లబ్ధిదారులకు అప్పగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం 2006 వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో ప్రభుత్వ భూమిని సేకరించి ఇండ్ల పట్టాలు పంపిణీ చేసి ఇండ్ల స్థలాలు అప్పగించిందన్నారు. తర్వాత వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం అట్టి భూమిలో పల్లె ప్రకృతి వనము కట్టి పేదలకు అన్యాయం చేసిందని అన్నారు. సోమవారం కనగల్ మండల కేంద్రంలో సర్వే నెంబర్ 677,678, 679లో 2006 సంవత్సరం లో కేటాయించిన ఇండ్ల స్థలాలకు భూమిని పరిశీలించారు.

ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ గతంలో 47 మంది పేదలకు పంపిణి చేసిన ఇండ్ల స్థలము భూమిని



అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అట్టి భూమిలో గుడిసెలు వేయించి పేద లతో నివాసముండే విధంగా పోరాడుతామని చెప్పి పిలుపు నిచ్చారు. పేదలు ఇండ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడు తున్నారని అయినా ఎన్నికల్లో వాగ్దానం చేయడం తప్ప అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. జిల్లలో అనేక గ్రామాలలో ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసిందని, కొంత ప్రభుత్వ భూమిని సేకరించి పేదలకు పంపిణి చేసినప్పటికి నేటికీ పేదలకు అప్పగించక పోవడం అన్యాయమాన్నారు. మహిళలకు ఇస్తామన్న నెలకు 2500/- రూపాయలు వెంటనే ఇవ్వాలని కోరారు. మహిళలను లక్ష అధికారులు చేస్తామన్న వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు. ప్రతి మహిళకు 10 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలని కోరారు. ఈ నెల అంతా ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి మండల కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 28వ తేదీన కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించనున్నట్లు, అధిక సంఖ్యలో పేదలు పాల్గొని తమ డిమాండ్ నెరవేర్చువరకు పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండి సుల్తానా,చిలకమ్మా, రామలింగమ్మ,శంకరయ్య,శ్రీదేవి, వెలుగు రామాంజనేయులు, వెలుగు ముఖేష్, వెలుగు నరసింహ, వెలుగు రవి,నెలగొండ రాశి రాసి రామలింగమ్మ, నాగార్జున ధనమ్మ, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.







# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం..

- రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా చేయాలి.
- ప్రజా సమస్యలపై మార్చి నిరంత ఉద్యమాలు ఉధృతం చేస్తాం.
- వామపక్షాలతో కలిసి బలమైన ఉద్యమాలు నిర్మిస్తాం.
- ఎస్ఎల్‌బిసి కార్మికుల ప్రమాదానికి గత ప్రభుత్వమే కారణం.
- సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి జాన్ వెస్లీ.

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి3 (వార్త వేదిక సూర్య):**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వర్గాలకు నిధులు కేటాయింపులు మొండి చేయి చూపిందన్నారు. ప్రధానంగా దళితులు, బలహీన వర్గాలు, విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించలేదన్నారు. కేంద్ర బడ్జెట్ లో రైల్వే కోచ్ లకు నిధులుకేటాయించలేదన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీకి కేటాయింపులు లేవన్నారు. రైతులకు పదివేల కోట్లు, ఎరువులకు 11 వేల కోట్లు సబ్సిడీ తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీకి 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. నిరుద్యోగ యువతకు బడ్జెట్ లో మొండి చేయి చూపారని అన్నారు. తక్షణమే బిజెపి ప్రభుత్వం బడ్జెట్ ను పునర్సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి నిధులు కేటాయింపు కోసం బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని లేకుంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్ లో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలను సక్రమంగాకొనసాగించాలన్నారు. మార్చి నెల మొత్తం ప్రజా సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో సర్వే నిర్వహించి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహించాలని కోరారు. ఎస్ఎల్ బి సి కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందని వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి బతుకుతెరువు కోసం వచ్చి వారుఇలా ప్రమాదాలకు గురికావడంబాధాకరమన్నారు. దీనికి కారణం గత ప్రభుత్వం అనుసరించిన విధానాలే అని అన్నారు. ఈ ప్రభుత్వం కూడా సరైన జాగ్రత్తలు పాటించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది అన్నారు. ఈ ఘటనపై నిపుణులతో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీలతో కలిసి ప్రజా సమస్యలపై పని చేస్తామన్నారు. వామపక్షాలు, సామాజిక సంఘాలను కలుపుకొని రాష్ట్రంలో బలమైన ప్రజా ఉద్యమాలను రూపొందించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రైతు పండించిన సన్నధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన హామీని నేటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని అన్నారు. రైతు భరోసా రైతులందరికీ అందించాలని కోరారు. తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గాలలో ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీరు రాకపోవడంతో పొలాలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎండిపోయిన వరిపంటకు ఎక్కరాకు 30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. మిర్చి పంటకు కింటాకు 25 వేల రూపాయలు ధర ఇవ్వాల్సి ఉండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా కింటాకు 12 వేల రూపాయలు మాత్రమే ధర వస్తుందన్నారు. మిర్చి రైతులకు కనీసం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి మాట్లాడుతూ

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ఉచిత బస్సు మినహా ఏ పథకం సక్రమంగా అమలు కావడం లేదన్నారు. రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలు రేషన్ కార్డు లేక తీవ్ర



ఇబ్బందులు పడుతుంటే రేషన్ కార్డులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పదే పదే ఆలస్యం చేస్తుందని ఆరోపించారు. వృద్ధులు వితంతులు వికలాంగులు ఒంటరి మహిళలకు పెంచుతామన్న పింఛన్లు నేటికీ పెంచలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్చి నెల మొత్తం ఉద్యమాలు చేస్తామన్నారు. అంతకు ముందు సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా పార్టీ పతాకాన్ని సిపిఎం సీనియర్ నాయకులు బాబు సాబ్ ఆవిష్కరించారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ విస్తృతస్థాయి స్థాయి సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా సూర్యాపేటకు వచ్చిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని కొత్త బస్టాండ్ వద్ద స్వాగతం పలికి వందలాది మోటార్ సైకిల్ తో సూర్యాపేట పట్టణ ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రజాసంఘాలు, మరియు వివిధ మండల కమిటీలు జాన్ వెస్లీ శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# మాదిగలకు కమిషన్ నివేదిక ప్రకారం 11% కేటాయించాలి

- ఈ నెల 15న భువనగిలో జరిగే మహాప్రదర్శనకు విచేస్తున్న ఎమ్మార్పియస్ అధినేత మంద కృష్ణ మాదిగ పర్యటనను విజయవంతం చేయాలి
- ఎస్సీ వర్గీకరణ శాస్త్రియంగా చేయాలి .
- మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు 2 పదవులు కేటాయించాలి
- ఈ నెల 4 నుండి 10 వరకు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో డప్పు బృందాలతో ప్రదర్శనలు చేపట్టాలి



**నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి3 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ శ్రాస్తీయ బద్దంగా అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ

తెలంగాణ రాష్టంలో మాదిగల జనాభా దామాషా ప్రకారం మాదిగలకు రావాల్సిన 11శాతం అమలు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఈ నెల 4 నుండి 10వరకు మండల, నియోజకవర్గం, జిల్లా కేంద్రాల్లో డప్పు బృందాలతో వివిధ రూపాలతో ప్రదర్శనలు చేయాలి అని పిలుపునిస్తూ

మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులను కేటాయించాలి అని డిమాండ్ చేయడం జరిగింది.

ఎస్సీ వర్గీకరణను అశాస్త్రీయంగా చేసి మాదిగలను మోసం చేయాలని చూస్తున్న కొంత మంది వర్గీకరణ వ్యతిరేక శక్తులకు గుణపాఠం చెప్పడానికి

ఈ నెల 15న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే మహా ప్రదర్శనకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు పాల్గొంటారు కావున అన్ని మండల, గ్రామాల నుంచి మాదిగ మరియు మాదిగ ఉప కులాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలి అని పిలుపు నివ్వడం జరిగింది.ఎంఎస్పీ జిల్లా నాయకులు గోసంగి పరమేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన



ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, జిల్లా నాయకులు భూడిద జానీ మాదిగ, జిల్లా నాయకులు దుబ్బ దానయ్య మాదిగ,సీనియర్ నాయకులు గట్టు శ్రీనివాస్ మాదిగ,బొట్ల దేవదాస్ మాదిగ, భూడిద సురేందర్ మాదిగ,ఆడేపు శ్రీనివాస్ మాదిగ,గట్టు రాములు మాదిగ,పందుల భిక్షపతిమాదిగ,కోళ్ల జహంగీర్ మాదిగ,ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ, గోపి నాగరాజు మాదిగ,వద్దిగళ్ల రాజు మాదిగ,గట్టు జ్ఞానేశ్వర్ మాదిగలతో పాటు ఎమ్మార్పిఎస్, ఎంఎస్పీ వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## భవిష్యత్ ఛాంపియన్స్‌ను తయారు చేస్తాం

### -వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ అధినేత శిరీష

**హైదరాబాద్,మార్చి3 (వార్త వేదిక సూర్య):**

వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దేందుకు ఏర్పాటు చేసినట్లు అకాడమీ అధినేత శిరీష తెలిపారు. అత్తాపూర్‌లోని ఉప్పర్పల్లిలో వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీని ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, అత్తాపూర్ కార్పొరేటర్ మొంద్రా సంగీత, డివిజన్ ప్రెసిడెంట్ ఏస్. వెంకటేష్, రంగారెడ్డి జిల్లా సెక్రటరీ మొంద్రా కొమురయ్య, డీఎస్ఈ ప్రిన్సిపాల్ అగస్టిన్ థామస్, బిగ్ ఎఫ్ఎం ఆర్జె క్రిష్, సరణ్దీప్, బీసీ మంజులా, సత్యవాణితో పాటు బ్యాడ్మింటన్ ఆటగాళ్లు, కోచ్‌లతో క్రీడా ఔత్సాహికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ అధినేత శిరీష మాట్లాడుతూ.. తమ లక్ష్యం యువ అథ్లెట్లకు వృత్తిపరమైన శిక్షణ, అగ్రశ్రేణి సౌకర్యాలకు ప్రాధాన్యత ఇస్తూ.. జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో విజయాలు సాధించేలా తీర్చిదిద్దుతామన్నారు. క్రీడను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సాంకేతికత, క్రీడా నైపుణ్యంపై వుడ్ షాట్ బ్యాడ్మింటన్ అకాడమీ.. బ్యాడ్మింటన్ ఎక్సలెన్స్ కోసం ప్రధాన గమ్యస్థానంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ప్రపంచ స్థాయి బ్యాడ్మింటన్ ఆటగాళ్లను తయారు చేయడానికి అడుగులు వేస్తున్నామన్నారు.

## కాంగ్రెస్ నాయకులు నివాళి

**చౌటుప్పల్, మార్చి3 (వార్త వేదిక సూర్య):**

చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడెం రాములు తల్లి వెంకటమ్మ మరణించడంతో సోమవారం పలువురు కాంగ్రెస్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్, సంద గళ్ళ సతీష్ గౌడ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మల్లయ్య గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, సీనియర్ నాయకులు పాలమాకుల యాదయ్య, తడక వెంకటేశం, తోర్పునూరి రవిగౌడ్, పాలమాకుల నరసింహ, గుండు నరసింహ, దేవేందర్, పబ్బతి వెంకటేశం తదితరులు ఉన్నారు.



## గ్రామీణ కళల సేవాసమితి అధ్యక్షుడిగా గ్యార కృష్ణ

**చౌటుప్పల్, మార్చి3 (వార్త వేదిక సూర్య):** గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి సభ్యులు సోమవారం చౌటుప్పల్ లో సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి సైదులు గౌడ్ అధ్యక్షతన సమావేశమై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమితి నూతన అధ్యక్షునిగా గ్యార కృష్ణ, ఉపాధ్యక్షునిగా పాశం రామరాజు, ప్రధాన కార్యదర్శిగా బడుగు బాలరాజు ను



ఎన్నుకున్నారు. మిగతా కార్యవర్గమును ఈనెల ఆరవ తేదీన ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి నాయకులు పోలోజు శ్రీధర్ బాబు, దొడ్డి రాములు, ఎరుకల మల్లేష్, బొడిగె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకులు కొత్త అశోక్ మృతి నివాళులర్పించిన రాష్ట్ర, జిల్లా నాయకులు

**నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి3 (వార్త వేదిక సూర్య):** 20వ వార్డు సీపీఎం శాఖ సభ్యులు కొత్త అశోక్ ప్రమాదవశాత్తు మరణించడం తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు

ఆదివారం భవన నిర్మాణ పనులలో భాగంగా ప్లంబర్ పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన కొత్త అశోక్ పార్థివదేహానికి సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కొత్త అశోక్ తన పని తాను చేసుకుంటూ ప్రజా సమస్యలపై, కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై కృషి చేసేవాడని కొనియాడారు. వారి కుటుంబానికి తీవ్ర సంతాప సానుభూతిని తెలిపారు. అశోక్ కుటుంబానికి ఎల్లవేళలా అండదండగా ఉంటామని అన్నారు. 20వ వార్డు మాజీ కౌన్సిలర్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం మాట్లాడుతూ నిరంతరం వార్డులో కార్మికులు కష్టజీవుల హక్కుల కోసం పనిచేసేవారని అన్నారు. అశోక్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. లిఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద హాశం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, గాదె నరసింహ, పాక లింగయ్య, గుండాల నరేష్, అద్దంకి నరసింహ, సలివోజు సైదాచారి, దండంపల్లి సరోజ, బూతం ఆరుణ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి అకిటి లింగమ్మ, శాఖ సభ్యులు పాక మల్లయ్య మన్నే శంకర్, నోముల యాదయ్య, ఆళ్ల బసవయ్య దోరపల్లి సైదులు గడగోజు శ్రీనివాసాచారి, కొత్త మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పాల రైతుల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

## సిపిఐ మరియు రైతు సంఘం డిమాండ్

**యాదాద్రి భువనగిరి, మార్చి3 (వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోగల మదర్ డైరీ విజయ డైరీ లలోని పాల సెంటర్లకు పాలు పోస్తున్న రైతుల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని ఈరోజు కలెక్టర్ కార్యాలయం ఇన్ వార్డు తో పాటు మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు మేనేజర్ పంచెద్దుల దశరథ గారలకు సిపిఐ పార్టీ మరియు రైతు సంఘం ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది.

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోగల మదర్ డైరీ విజయ డైరీలకు రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతూ అధిక సంఖ్యలో పాల ఉత్పత్తి పెంచి ఇట్టి సెంటర్లకు పాలు సరఫరా చేస్తున్నారు

నెలలో రెండు పర్యాయములు ఇవ్వవలసిన బిల్లులు ఇవ్వడం లేదు మార్చి 1 వ తేదీన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పాల ఉత్పత్తిదారుల రైతుల మహాసభ యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం లో జరిగింది. సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు ఈ మహాసభలో మదర్ డైరీ మరియు విజయ డైరీలు అవకతవకలు ఇబ్బందులు పెడుతున్న విషయాలపై మహాసభలో రైతులు మాట్లాడినారు రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ గారి దృష్టికి తీసుకువచ్చారు గత 10 సంవత్సరాలుగా రైతులు పాల ఉత్పత్తిదారుల సమస్యల కొరకు సంఘాలు ఏర్పాటు చేసి కొల్లూరు రాజయ్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పర్యవేక్షణ చేస్తున్నారు పైన పేర్కొన్న రెండు పాల డైరీలు గత 4-5 మాసాల నుండి రైతులకు బిల్లులు చెల్లించుటలేదు రైతులకు రావాల్సిన బోనస్ లు చెల్లించడం లేదు లీటర్ పాల ధర కూడా తగ్గించినారు పాల ఉత్పత్తిదారులకు



డైరీలు పాలకవర్గాలు వడ్డీ లేకుండా పాడి గేదెలను కొనుగోలు చేయడానికి రుణాలు ఇవ్వాలి సబ్సిడీ పైన దానా సరఫరా చేయాలి. యాదగిరిగుట్ట దేవస్థానానికి విచ్చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారు పెండింగ్ బిల్లులు రైతులకు ఇవ్వాలని 50 కోట్ల రూపాయలు విడుదల చేస్తానని ప్రకటించారు

వెంటనే రైతుల పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం గత ప్రభుత్వం 4 రూపాయలు ఇన్సెంటివ్ ఇచ్చిందని ప్రస్తుత ప్రభుత్వం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారుఇట్టి సమస్యలన్నీ కూడా పరిశీలించి పరిష్కరించాలని కోరుచున్నాము

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిగురుల లింగం సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ మరియు దేవి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.






# లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు అండగా ఉంటూ తీసుకోవాల్సిన తక్షణ సహాయక చర్యలపై భరోసా కన్వర్జెన్ మీటింగ్

## భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలు రక్షణ

**నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి3 (వార్త వేదిక సూర్య):**

నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయం నందు లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు తీసుకోవాల్సిన తక్షణ సహాయక చర్యలపై లీగల్,మెడికల్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, సంబంధిత అధికారులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో భరోసా కన్వర్జెన్ మీటింగ్"ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కులకర్ణి ,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (DLSA) చైర్‌పర్సన్ దీప్తి హాజయ్యారు. ఈ కార్యక్రమం మహిళల భద్రత, పిల్లల రక్షణ, మరియు బాధితులకు న్యాయ పరిరక్షణ అందించడంలో సంబంధిత విభాగాల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కేంద్రం ద్వారా లైంగిక వేధింపులు, గృహహింస, మరియు బాలలపై హింసకు గురైన బాధితులకు న్యాయ, వైద్య, మరియు మానసిక మద్దతు అందించబడుతుంది. మహిళలపై జరిగే నేరాలను నివారించడంలో భరోసా కేంద్రం చేసిన కృషి, ప్రస్తుతం అందిస్తున్న సేవల సమీక్ష, మరియు రాబోయే రోజుల కార్యాచరణ ప్రణాళికలను సమీక్షించారు.

బాలల హక్కుల పరిరక్షణ, బాలలపై హింసను అరికట్టడంలో తీసుకోవాల్సిన చర్యలు, మరియు బాలలతో సంబంధం కలిగిన కేసులపై దృష్టి సారించడం. అన్ని శాఖ మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం. ప్రతి బాధితులకి తక్షణ సేవలు అందేలా కృషి చేయడంపై చర్చించారు. బాధితులకు సత్వర న్యాయం అందించడం శారీరక, మానసిక, మరియు న్యాయ సేవలు సమగ్రంగా అందించడం అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలలో చైతన్యం కల్పించడం. కేసుల విచారణ వేగవంతం చేయడం. బాధితుల పునరావాసం కోసం ప్రత్యేక శ్రద్ధ. భరోసా సేవలను గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించడం. ఈ మీటింగ్ ద్వారా విభాగాల మధ్య సమన్వయాన్ని మరింత మెరుగుపరచి బాధితుల జీవన ప్రమాణాలను పెంచడంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి మౌనిక ఐపీఎస్, డిఎం అండ్ హెచ్ ఓ సిడబ్ల్యుసి జేజేబి బోర్డు మెంబర్ మోహన్ రావు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ హరిత, శ్రీధర్ డీఎస్పీ ఉమెన్ సేఫ్టీ వింగ్, చైల్డ్ ప్రొటెక్షన్ గణేష్, భరోసా ఎస్సై అంజలి, భరోసా కోఆర్డినేటర్ నలిని మరియు ఇతర సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఆకేరు వాగు ఎండింది.. అన్నదాత కడుపు మాడింది

**పర్వతగిరి,మార్చి3 (వార్త వేదిక సూర్య):**

రైతుల సమస్యలు తెలుసుకొని వెంటనే స్పందించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు సాగునీరు లేక బోర్లు పడక అరి గోసలు పడుతున్న అన్నదాతకు అండగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం రావూరు గ్రామంలోని ఆకేరు వాగుపై ఉన్న చెక్ డ్యామ్ ఎండిపోయి ఆ గ్రామ రైతులు సాగునీరు రాక చేతికి వచ్చిన పంట ఎండి పోతుందని చేసేది ఏమి చావే మాకు శరణ్యం అని నీరు కోసం బిక్కు బిక్కు మంటూ ఎదురు చూస్తున్న రైతులు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావుకి ఫోన్ చేసి తమ గోడు వెళ్ళబోసుకోగా వెంటనే స్పందించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పార్టీలకు అతీతంగా రైతుల కోసం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మరియు ఈఈ, డీఈ ల తో ఫోన్లో మాట్లాడి నీటిని విడుదల చేయాలని కోరడం జరిగింది. గ్రామానికి వెళ్లి వారి సమస్య తెలుసుకొని సంబంధించిన అధికారులతో మాట్లాడి నీళ్లు వచ్చేలాగా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం లో ఎండాకాలం కూడా చెరువులు మెత్తడి పడేవాని కాంగ్రెస్ వస్తేనే కష్టాలు తప్పవని అన్నారు. ఈ ఆకేరు వాగు చెక్ డ్యామ్ ఎప్పటికి నీటితో కళకళ లాడుతుండేదని

ఈ చెక్ డ్యామ్ మీద కొత్తపల్లి, ల్యాబర్తి, బంధనపల్లి, కొత్తూరు, రోళకల్లు, రావూరు, పర్వతగిరి, కల్లెడ, అన్నారం,సోమారం జామస్థాన్ పురం, మడిపల్లి, గుర్తూరు రైతులు ఈ నీళ్లపై ఆధారపడి వ్యవసాయం చేస్తూ సుమారు 1000 ఎకరాల పైచిలుకు పంట సాగుతుందన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి నీళ్లు విడుదల చేయాలని కోరారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ గారి తో పాటు మండల పార్టీ అధ్యక్షులు. ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాజీ వైస్ ఎంపీపీ . మాజీ ఎంపీపీ కమలా పంతులు. మాజీ సర్పంచులు చింతపట్ల మారుతి సోమేశ్వరరావు. బండి సంతోష్. ఆమడగాని రాజు యాదవ్ విజయ్ మాడుగుల రాజు ఎంపిటిసి పర్వతగిరి ఉప సర్పంచ్ మాజీ ఉపసర్పంచ్లు ఆమ్లా నాయక్. నరేష్. . సొసైటీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ. పార్టీ గడ్డి యాకయ్య మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతల శ్రీనివాస్. మండల యూత్ అధ్యక్షులు బూర శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటుదాం.. వన్యప్రాణుల రక్షణకు కృషి చేద్దాం..

## డాక్టర్ లకావత్ సిల్మా నాయక్

**హైదారాబాద్, మార్చి3, వార్త వేదిక సూర్య:**

ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ప్రాంగణంలో జమ్మి, బిల్వ, నంది వర్ధనం తదితర మొక్కలను నాటడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ ధర్మకర్తలు లక్ష్మి, శేషగిరిరావు రావు , డాక్టర్ లకావత్ సిల్మా నాయక్ పాల్గొని సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ టి సురేందర్ తో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ సిల్మా నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి చిన్న సందర్భాన్ని సహితం సహజ వనరుల సంరక్షణ కోసం సద్వినియోగం చేసుకుంటూ అందరి సమన్వయంతో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయం ప్రశంసనీయం అన్నారు.




అడవుల నరికివేత కారణంగా వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది అన్నారు. కావున ప్రతి ఒక్కరు అడవుల సంరక్షణ పర్యావరణ పరిరక్షణ సహజ వనరుల సంరక్షణ కోసం కృషి చేయాలన్నారు ఎండాకాలం ఎక్కువ అవుతున్న కారణంగా పక్షులకు నీళ్లు తిండి గింజలు పెట్టాలన్నారు.

ఈరోజు పవిత్రమైన ఆలయ ప్రాంగణంలో అతి పవిత్రమైన మొక్కలను భూతల్లి ఒడిలో నాటడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు మొక్కలను బాధ్యతగా రక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జె సంతోష్ రెడ్డి స్వరూప వంశీ నర్సిరెడ్డి రామచంద్ర వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ఒకరోజు ముందుగానే నవ్వులు పంచనున్న 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం

బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్' కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఇక ఇటీవల విడుదలైన టీజర్ విశేషంగా ఆకట్టుకొని, ఆ అంచనాలను రెట్టింపు చేసింది. 'మ్యాడ్ స్క్వేర్' బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించడం ఖాయమనే అభిప్రాయం అందరిలో నెలకొంది.

'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మార్చి 29 శనివారం నాడు విడుదల కావాల్సి ఉండగా, డిస్ట్రిబ్యూటర్ల కోరిక మేరకు ఒక రోజు ముందుగా మార్చి 28 శుక్రవారం నాడు విడుదల చేయాలని నిర్మాతలు నిర్ణయించారు. తాజా నిర్ణయంతో 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం మొదటి వారాంతంలో భారీ వసూళ్ళను రాబడుతుందని అనడంలో సందేహం లేదు. 'మ్యాడ్ స్క్వేర్' సినిమాని ఒకరోజు ముందుగా విడుదల చేస్తుండటంపై నిర్మాత సూర్యదేవర నాగవంశీ స్పందిస్తూ, "మా పంపిణీదారుల అభ్యర్థన మరియు మద్దతుతో 'మ్యాడ్ స్క్వేర్' చిత్రం ఒక రోజు ముందుగా మార్చి 28వ తేదీన వస్తుంది. చివరి నిమిషంలో విడుదల తేదీ మార్చాలనే ఉద్దేశం ఎప్పుడూ లేదు. మార్చి 29న అమావాస్య కావడంతో, మా పంపిణీదారులు విడుదలను ముందుకు తీసుకెళ్లడం ఉత్తమమని అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయం పట్ల మేము కూడా సంతోషంగా ఉన్నాము.

'మ్యాడ్ స్క్వేర్'తో పాటు మార్చి 28న విడుదల కానున్న 'రాబిన్‌హుడ్' చితం కూడా ఘన విజయం సాధించాలని మనస్ఫూరిగా కోరుకుంటున్నాను.

## పవర్ ఫుల్ ఎపిక్ జర్నీ 'ది ప్యారడైజ్'

నేచురల్ స్టార్ నాని తన కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి చేసిన రా అండ్ రస్టిక్ బ్లాక్ బ్లాక్ బస్టర్ 'దసరా' ప్రేక్షకులని అభిమానులని సర్ ప్రైజ్ చేసింది. నాని మరోసారి దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో కొలాబరేట్ అయ్యారు. వారి న్యూ మూవీ 'ది ప్యారడైజ్' లో నాని మరో బోల్డ్, లార్జర్-దాన్-లైఫ్ పాత్రలో అలరించబోతున్నారు. మేకర్స్ 'రా స్టేట్‌మెంట్' అనే గ్లింప్‌ను రిలీజ్ చేశారు. ఇది ఫస్ట్ ఫ్రేమ్ నుండే "రా" అనే పదాన్ని ఎందుకు ఉపయోగించారో అర్థం వచ్చేలా ప్రజెంట్ చేసింది. భాష, కథనం, నేపథ్యం అన్నీ అన్ రిఫైండ్ గా వున్నాయి. ఒక పవర్ వాయిస్ ఓవర్ కథ ముఖ్యాంశాన్ని అందిస్తుంది. "చరిత్రలో అందరూ చిలకలు పావురాలు గురించి రాసిర్రు గానీ గదే జాతిలో పుట్టిన కాకుల గురించి రాయలేదు. ఇది కడుపు మండిన కాకుల కథ. జమానా జమానా కెళ్ళి నడిచే శవాల కథ. అమ్మరొమ్ములో పాలు లేక రక్తం బోసి పెంచిన ఓ జాతి కథ. ఒక దగడ్ వొచ్చి మొత్తం జాతిలో జోష్ తెచ్చిండు. థూ.. అనిపించుకున్న కాకులు తల్వార్ లు పట్టినాయ్. ఇది ఆ కాలులని ఒక్కటి చేసిన తిరుగుబాటుదారుడి కథ ఇది.. ఆ యువకుడు నాయకుడిగా మారిన కథ' ఈ పవర్ వాయిస్ ఓవర్ ప్రేక్షకులని కట్టిపడేసింది. బిగినింగ్ షాట్లు మృతదేహాలతో నిండిన మురికివాడలను, ఎగురుతున్న కాకులను చూపుతాయి. ఆ తర్వాత, ఒక భారీ పేలుడు హీరో నాని ఎంట్రీని సూచిస్తుంది, అతను ఊహించని గెటప్‌లో బయటకు వస్తాడు. బూట్లకు కట్టుకున్న గడియారం, నీటిలో నుండి తీసిన తుపాకీతో రగ్గడ్ లుక్‌తో, దృఢ సంకల్పంతో నడుస్తూ, తన ప్రజలను గర్వంతో నడిపిస్తాడు. అతని




లాంగ్వేజ్ ఫిజిక్, రెండు జడలతో హైలైట్ చేయబడింది. పాత్ర ఇంటన్సిటీని వెంటనే తెలియజేస్తుంది.

హీరో అనే పదంతో అతని బెల్ట్, ప్రజల నాయకుడిగా అతని పాత్రను సూచిస్తుంది.

## రెబల్ స్టార్ లాంచ్ చేసిన 'పెళ్లి కాని ప్రసాద్' టీజర్

సప్తగిరి అప్ కమింగ్ అవుట్-అండ్-అవుట్ ఎంటర్టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. ఈ చిత్రానికి అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహిస్తున్నారు. విజన్ గ్రూప్ కు చెందిన కె.వై. బాబు, థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 21న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. చాగంటి సినిమాటిక్ వరల్డ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ విడుదల చేస్తుంది. ఈ రోజు రెబల్ స్టార్ ప్రభాస్ ఈ సినిమా టీజర్ ని లాంచ్ చేశారు. "ప్రసాద్ అనే నేను.. కట్నం శాసనాల గ్రంథంలో ఉన్న రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌కు గౌరవం ఇస్తూ తరతరాలుగా కట్నం విషయంలో మా తాతముత్తాతలు ఫాలో అవుతున్న షరతులకు కట్టుబడి ఉంటానని మా తాతముత్తాతల మీద ప్రమాణం చేస్తున్నా" అంటూ సప్తగిరి చెప్పే డైలాగ్స్ తో ప్రారంభమైన టీజర్ ఆద్యంతం నవ్వులు పూయించేలా సాగింది. శాసనాల గ్రంథం ప్రకారం అతను పెళ్లి చేసుకోవడానికి కనీసం 2 కోట్ల రూపాయలు కట్నం తీసుకోవాలి - అంతకన్నా తక్కువ అయితే కుదరదు. మరో సవాల్ ఏమిటంటే, కట్నం నగదు రూపంలో చెల్లించాలి.





## "కింగ్ డమ్" సెట్‌లో గౌతమ్ తిన్ననూరి బర్త్ డే సెలబ్రేషన్స్

డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి బర్త్ డే సెలబ్రేషన్స్ ను "కింగ్ డమ్" సినిమా సెట్ లో జరిపారు. హీరో విజయ్ దేవరకొండ, సినిమా టీమ్ మెంబర్స్ ఈ సెలబ్రేషన్స్ లో పార్టిసిపేట్ చేశారు. హీరో విజయ్ దేవరకొండ డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ చేశారు. "కింగ్ డమ్" సినిమా షూటింగ్ లో ప్రతి రోజూ ఎంజాయ్ చేశామని, ఒక గొప్ప కథను ప్రేక్షకులకు చెప్పబోతున్నామని విజయ్ దేవరకొండ తన ట్వీట్ లో పేర్కొన్నారు. "కింగ్ డమ్" చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై నాగవంశీ, సాయి సౌజన్య భారీ పాన్ ఇండియా చిత్రంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చివరి షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా మే 30న ఈ సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

## 'మోగ్లీ 2025' కోసం ఫారెస్ట్‌లో రెండు భారీ ఫైట్లు షూట్

తన తొలి చిత్రం 'కలర్ ఫోటో'తో జాతీయ అవార్డు గెలుచుకున్న యంగెస్ట్ డైరెక్టర్ సందీప్ రాజ్, తన అప్ కమింగ్ ప్రాజెక్ట్ మోగ్లీ 2025 తో మరో ఎమోషనల్ పవర్ ఫుల్ నెరేటివ్ ని తెరపైకి తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారు. తన తొలి చిత్రం బబుల్‌గమ్‌లో ఇంటెన్స్ యాక్షన్ కు ప్రశంసలు అందుకున్న రోషన్ కనకాల తన వెర్సటాలిటీ ప్రజెంట్ చేసే పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విజనరీ ప్రొడ్యూసర్ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న మోగ్లీ 2025 అద్భుతమైన ఫారెస్ట్ నేపథ్యంలో జరిగే ప్రేమకథ. సాక్షి సాగర్ మడోల్కర్ కథానాయికగా పరిచయం అవుతోంది.మోగ్లీ 2025 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ 20 రోజుల క్రూషియల్ షెడ్యూల్ ని పూర్తి చేశారు. ఈ షెడ్యూల్ లో రంపచోడవరం, మారేడుమిల్లి ఫారెస్ట్ లో రెండు మ్యాసీవ్ యాక్షన్ బ్లాక్‌లను షూట్ చేశారు. సినిమాలో ఈ యాక్షన్ సీక్వెన్స్ లు హైలెట్ గా వుండబోతున్నాయి.



## స్ట్రీమింగ్‌కి రెడీ అయిన 'హోం టౌన్' వెబ్ సిరీస్

ఆహా సబ్ స్క్రైబర్స్ కోసం వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హోం టౌన్. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సైరమ్, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి హోం టౌన్ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. హోం టౌన్ వెబ్ సిరీస్ లో ప్రసాద్ పాత్రలో రాజీవ్ కనకాల తన పర్ ఫార్మెన్స్ తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోనున్నారు. ఈ వెబ్ సిరీస్ ను నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఈ సిరీస్ కు సినిమాటోగ్రాఫర్ గా దేవ్ దీప్ గాంధీ కుందు పనిచేయగా..సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందించారు. హోం టౌన్ వెబ్ సిరీస్ కథా కథనాలను ప్రతి ప్రేక్షకుడు రిలేట్ చేసుకునేలా ఉంటాయి.





Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**